# నవభూమి హైదరాబాద్

03 మార్చి ,2025 సోమవారం |పేజీలు:11

www.epaper.navabhoomi.in


## పదేళ్లు పాలించినా ప్రజా సమస్యలను

# పరిష్కరించని కేసీఆర్

- ప్రజల్లోకి టిఆర్ఎస్ నేతలు వస్తే నిలదీయండి
- కేటీఆర్, హరీష్ సంస్కారహీనంగా మాట్లాడుతున్నారు
- మార్చి 31లోగా రైతు భరోసా జమ పూర్తి చేస్తాం
- ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిలోగా స్వయం ఉపాధి పథకాలకు రూ. 6,000 కోట్లు ఖర్చుపెడతాం
- తెలంగాణ రైజింగ్‌ను కెసిఆర్ కుటుంబం అడ్డుకోలేదు
- వనపర్తి సభలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క



**హైదరాబాద్, మార్చ్ 2, నవభూమి ప్రతినిధి-** పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ ప్రజా సమస్యలను పరిష్కరించలేని సన్యాసి అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు. వనపర్తిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన అనంతరంజరిగిన సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గడిని దాటి బయటికి రాలేని కెసిఆర్ తో పాటు కేటీఆర్, హరీష్‌లు తమ ప్రభుత్వంతో పాటు ముఖ్యమంత్రిని, మంత్రులను పాలన చేతకాని సన్నాసులు అంటూ వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకున్న వాళ్లు ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించటం మానుకోవాలని హెచ్చరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న బి ఆర్ఎస్ నేతలను గ్రామాలకు వస్తే ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు ఆనాడు మీ పాలనలో ఎందుకు చేయలేదని బిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించాలని ప్రజలను కోరారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను సాగిస్తుందని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపట్టిందని తెలిపారు. గడి నుంచి ఏనాడు బయటికి రాని పెద్దమనిషితో పాటు కేటీఆర్ హరీష్‌లు సభ్యత సంస్కారం లేకుండా మాట్లాడడం బాధాకరమన్నారు. పదేళ్లపాటు దోచుకోవడానికి అలవాటు పడిన బిఆర్ఎస్ నేతలు, తాము అభివృద్ధిచేస్తుంటే జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. పదేళ్లు పాలించిన మీరు దళితులకు మూడు ఎకరాలు ఎందుకు ఇవ్వలేకపోయారు, లక్ష రూపాయల రుణమాఫీ ఎందుకు చేయలేక పోయారని ప్రశ్నించారు

**మార్చి 31 లోగా రైతు భరోసా జమ-** గత బిఆర్ఎస్ పాలకులు రైతు బంధు పేరిట మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. అప్పటి ప్రభుత్వం ఒక సీజన్లో రైతుబంధు ఎగవేసిన తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 7,660 కోట్ల రైతుబంధును జమ చేసిందన్నారు. అప్పటి ప్రభుత్వం సీజన్ కు ఎకరాకు 5,000 ఇస్తే తమ ప్రభుత్వం ఎకరాకు 6,000 చొప్పున సంవత్సరానికి రెండు పంటలకు అదనంగా 2,000 కలిపి 12,000 చెల్లిస్తుంది అని తెలిపారు. ఇప్పటికే రెండో విడత రైతు భరోసాను ప్రారంభించామని 9,660 కోట్ల రైతు భరోసా నిధులను మార్చి 31 లోగా జమ చేస్తామని తెలిపారు. దళిత కు మూడు ఎకరాల భూమి ఇస్తామన్న ఆ సన్యాసి మాట తప్పడమే కాకుండా దళితులను మోసం చేశారన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం కోసంఆరోగ్యశ్రీని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం జరిగిందనిఅన్నారు. గృహ జ్యోతి కింద గ్యాస్ సిలిండర్ రూ .5,00 లకె ఇస్తున్నామని ఇందుకు సంబంధించి పౌరసరఫరాల శాఖకు 4,440 కోట్లను ఇప్పటికే చెల్లించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు కోతలు ఉంటాయని బి ఆర్ఎస్ నేతలు వ్యాఖ్యలు చేశారని, గత 15 సంవత్సరాలలో ఎప్పుడూ లేనివిధంగా ప్రస్తుతం 16 వేల మెగావాట్ల డిమాండ్ ఉన్నప్పటికీ రెప్పపాటు కూడా కరెంటు సరఫరాలో ఒక్క క్షణం ట్రిప్ కాకుండా నాణ్యమైన విద్యుత్ ని ఇస్తున్నామన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ కోసం 14,870 కోట్ల ను డిస్కంకు రైతుల పక్షాన ప్రభుత్వం డబ్బులు చెల్లించిందన్నారు. పేద మధ్యతరగతి ప్రజల కోసం 200 యూనిట్లను ఉచితంగా ఇస్తున్నామని, ఇందుకుగాను ప్రభుత్వం డిస్కంకు 1,689 కోట్లను చెల్లించిందన్నారు. రైతులు వేసిన పంటలు పకృతి వైపరీత్యాలతో దెబ్బతింటే రైతులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఇన్సూరెన్స్ రైతుల తరపున 1,514 కోట్లు కట్టామన్నారు. సన్న రకాలకు 500 రూపాయలు బోనస్ చొప్పున చెల్లిస్తున్నామని, ఇందుకు గాను 1,804 కోట్లు రైతులకు చెల్లించామన్నారు. గత 10 ఏళ్ల బి ఆర్ఎస్ పాలనలో రెసిడెన్షియల్ స్కూల్ లకు కాస్మెటిక్స్ డైట్ చార్జీలను ఒక్క రూపాయి ఇవ్వలేదని, తమ ప్రభుత్వం పెద్ద మనసుతో 40 శాతం పెంచిందన్నారు. ఆనాటి ప్రభుత్వంలో ఉన్న సన్నాసులు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. రెసిడెన్షియల్ స్కూల్ కు సంబంధించి ఏ ఒక్క భవనం నిర్మించలేదని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 60 ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసి ఒక్కొక్క స్కూల్కు రూ. 2,00 కోట్లను మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందని, ఇది తమ ప్రభుత్వ నిబద్ధత అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం నిత్యం 18 గంటల పాటు పనిచేసి సంపాదించిన ప్రతి పైసాను ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ఖర్చు చేస్తుందన్నారు

**వనపర్తి నుంచే కొత్త పథకం ప్రారంభం-** వనపర్తి నియోజకవర్గం అత్యంత రాజకీయ చైతన్యవంతమైన ప్రాంతమని, ఈ ప్రాంతం నుంచి రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రారంభిస్తుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు పాలన చేసి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ కార్పొరేషన్లకు ఒక్క రూపాయి నిధులు కేటాయించ లేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అప్పటి ఇందిరమ్మ ప్రభుత్వాలు అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేసిందని, కార్పొరేషన్లకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించేది అని గుర్తు చేశారు. దురదృష్టవశాత్తు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మాత్రం నాటి ప్రభుత్వం కార్పొరేషన్ లకు ఒక్క రూపాయి ఇవ్వలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు తర్వాత తమ కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేషన్లకు 6,000 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. సెల్ఫ్ ఎంప్లాయి మెంట్ గ్రూపులకు ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల లోగా 6,000 కోట్లను పంపిణీ చేస్తామని తెలిపారు. వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2,200 జరిగిందన్నారు.విద్యార్థి దశ నుంచి ఇక్కడి ప్రజల కష్ట సుఖాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేల కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టారు అన్నారు. సమాజంలో అత్యంత వెనుకబడిన దళితులు మైనార్టీ బీసీల గురించి నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆలోచించ లేదన్నారు. గత ప్రభుత్వం 8 లక్షల కోట్ల భారం వేసినప్పటికిని, తమ ప్రభుత్వం ఏమాత్రం అధైర్య పడకుండా కార్యక్రమాలను కొనసాగిస్తుందని, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు లిఖించదగిందన్నారు రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేయడం జరిగిందని, ఇందుకుగాను 22,000 కోట్లను మూడు నెలల్లో వేసిన చరిత్ర తమ ప్రభుత్వాన్ని అన్నారు.



## ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

# అభినందనీయం

- కాప్రా ప్రెస్ క్లబ్ వైద్య శిబిరానికి విశేష స్పందన
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా,మార్చి2,(నవభూమి న్యూస్):** కాప్రా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందించదగ్గవని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం టి.జి.ఐ.ఐ.సి కాలనీ లోని కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిభిరాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, సింగిరెడ్డి దన్ పాల్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జర్నలిస్టులు సమస్య పరిష్కారానికి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేయడమే కాకుండా, మానవీయ కోణంలో గ్రేటర్ హైదరాబాద్ లోనే ఆదర్శంగా కాప్రా ప్రెస్ క్లబ్ ఆధవర్యంలో తీసుకున్న ఉచిత వైద్యశిభిరం ఆదర్శంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి తన ఆరోగ్యం పట్ల జాగ్రత్తలో భాగంగా కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు వైద్య శిబిరం నిర్వహించడం, జర్నలిస్టులందరు ఒక సమూహంగా కాప్రా ప్రెస్ క్లబ్ వేదికగా సేవా కార్య క్రమాలు చేయడం అభినందనీ యమన్నారు. ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి, జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ ఉచిత వైద్యశిభిరాన్ని యశోద ఆసుపత్రి సికింద్రాబాద్ డా.పి.సుప్రియ, సీనియర్ మేనేజర్ పి.నరసింహ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ కె.మహేష్, ఈసిజి, బీపి, షుగర్, జనరల్ డాక్టర్ కన్సల్టేషన్, ఆర్య మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, హైదరాబాద్ లైన్స్ క్లబ్ భావన, అధ్యక్షులు డాక్టర్ హేమంత్ కుమార్, డాక్టర్ రషీద్, సత్యనారాయణ, గణేష్, జోనల్ చైర్ పర్సన్ లైన్ రమాదేవి, లైన్ సుబ్బారావు, లైన్ శ్రీలక్ష్మి తదితరులు సహకారంతో ఉచిత వైద్య సభ్యుల నిర్వహించామని, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యం పట్ల పలు జాగ్రత్తలు తెలుపుతూ, ముఖ్యంగా ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను బాధితులకు డాక్టర్లు సూచించారు..

ఈ కార్యక్రమంలో కుషాయిగూడ సబ్ ఇన్స్పెక్టర్ రాములు, చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, బొజ్జ రాఘవరెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ కుమారస్వామి, ఎస్ ఏ రహీం, కొండూరి మురళి పంతులు, ఏనుగు సీతారాంరెడ్డి, గగన్ కుమార్, గంప కృష్ణ, మొగిలి రాఘవరెడ్డి, జెవివి రాష్ట్ర కోశాధికారి పిట్ల నాగరాజు, వివిధ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు అలాగే కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శిలు పటేల్ నరసింహ, డి కిరణ్ కుమార్, బెలిదే అశోక్, గుమ్మడి హరిప్రసాద్, వి రామచంద్రమూర్తి, యాట రాజు, జి రోజా రాణి, ఎం ముఖేష్ గౌడ్, గంగి కృష్ణ, జి ఆంజనేయులు తదితరులు వైద్య వైద్య శిబిరం నిర్వహణలో పాల్గొన్నారు

## ఎస్సీలకు వర్గీకరణ చేయడం గొప్ప నిదర్శనం: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మార్చ్2, నవభూమి ప్రతినిధి–** ఎస్సీలకు వర్గీకరణ చేయడం గొప్ప నిదర్శనమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్పతనానికి నిదర్శనమని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వర్కింగ్ ప్రెసిడెంట్ పరిగెల రాములు అన్నారు శనివారం నాడు ఆయన కొత్తపేట డివిజన్లో మాదిగ అమరవీరుల మృతి సందర్భంగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఘనంగా అమరవీరులకు నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పరికన రాములు మాట్లాడుతూ మాల మాదిగల అన్నదమ్ముల వాళ్ళ కలిసి ఉండి పోరాడి హక్కులను సాధించుకోవాలని కోరారు మాదిగలకు తొమ్మిది శాతము రిజర్వేషన్లు కల్పించారని దానిని పదకొండు శాతము పెంచాలని ఆయన డిమాండ్ చేశారు మాదిగ మృతుల కుటుంబాలకు ప్రభుత్వ ఆదుకోవాలని ఇంటికో ఉద్యోగం నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన ముఖ్యమంత్రికి ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాదిగ డప్పుల రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ మాట్లాడుతూ మాదిగల పరిరక్షణకు ఎమ్మార్పీఎస్ కృషి చేస్తుందని అభినందించారు రిజర్వేషన్ కల్పించే విధంగా మందకృష్ణ కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల రక్షణకు మందకృష్ణ పాటుపడాలని కోరారు ఈ కార్యక్రమంలో పలువురు మాదిగ సోదరులు కొవ్వొత్తులు ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జానపద కళాకారుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక కార్యదర్శి సుంచు లింగయ్య ప్రత్యేక పాల్గొన్నారు

## స్టాల్స్‌ను సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మార్చ్2, నవభూమి ప్రతినిధి–** వనపర్తి కేడీఆర్ పాలిటెక్నిక్ కాలేజీలో స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ..రుణమేళా,జాబ్ మేళా స్టాల్స్ పరిశీలించిన సీఎం.







# ఆకట్టుకున్న మైండ్ స్పేస్ రీట్ ఈకో రన్!





**ఖైరతాబాద్ మార్చి 02 (నవభూమి ప్రతినిధి)–** భావి తరాల 'పచ్చని' భవిష్యత్తు కోసం హైదరాబాద్ పరుగులు తీసింది. ఈ విశాలమైన విశ్వంలో మనకున్న ఏకైక భూగ్రహాన్ని కాపాడుకోవాలనే విలువైన సందేశాన్ని ఇస్తూ.... రేడియో మిర్చి, మైండ్ స్పేస్ . రీట్ సంయుక్తంగా నిర్వహించిన మైండ్ స్పేస్ రీట్ ఈకో రన్ ఆద్యంతం ఆకట్టుకుంది. 4వేలకు పైగా రన్నర్లతో... మాధపూర్ లోని మైండ్ స్పేస్ బిజినెస్ పార్క్ లో ఆదివారం తెల్లవారు జామున మొదలైన ఈ ఈకో పరుగు...తిరిగే అదే గమ్య స్థానంలో ముగిసింది. హైదరాబాద్ తో పాటు రాజస్థాన్, పాండిచ్చేరి, మదురై, తిరునెల్వేలి తో సహా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అథ్లెట్లు ఈ రన్‌లో పాల్గొన్నారు.ఈ రన్ ఒక పోటీలా కాకుండా... పర్యావరణ పరిరక్షణ కోసం హైదరాబాద్ అంతా ఒక చోట చేరి చేసిన నినాదంలా ముందుకు సాగింది. వ్యర్థాలను తగ్గించడం, చెట్లు నాటడం, ఆరోగ్యంతో పాటు ప్రకృతిని రక్షిండం వంటి విషయాలపై తీసుకోవాల్సిన చర్యల ప్రాముఖ్యతను చాటుతూ ఈ రన్ సాగింది. తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, మౌళిక సదుపాయల సంస్థ– టీఎస్ఐఐసీ ఉపాధ్యక్షులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. ఈ విష్ణు వర్ధన్ రెడ్డి 21 కిలోమీటర్ల పరుగును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీ, తెలంగాణ కే. రహేజా కార్పొరేషన్ సీవోవో శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ...దైనందిన జీవితంలో పర్యావరణ హిత అలవాట్లు పాటించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి, వాటి ప్రాముఖ్యత గురించి నొక్కి చెప్పారు. మిర్చి ఆర్జేలు స్వాతి, గౌరిక... ఈకో రన్ లో పాల్గొన్నవారిని తమ మాటలతో నిత్యం ఉత్సాహపరుస్తూ... కార్యక్రమాన్ని కోలహాలంగా మార్చేశారు. సినీనటులు చాందినీ చౌదరి, అభినవ్ గోమటం కూడా ఈ రన్ లో పాల్గొని, తమ అభిమానులను పలుకరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మైండ్ స్పేస్ రీట్ సీఈవో రమేశ్ నాయర్ మాట్లాడుతూ.... " మైండ్ స్పేస్ రీట్ ఈకో రన్ కేవలం ఒక పరుగుల పోటీ కాదు. పర్యావరణ పరిరక్షణ కోసం, భూమికోసం ఈ రోజు ఒక అడుగు పడింది. ఈ పరుగులో పాల్గొన్న ప్రతి ఒక్కరూ పర్యావరణంపై తమకు ఉన్న ప్రేమను చాటుకున్నారు. మన ఆరోగ్యంతో పాటు ప్రకృతిని కూడా కాపాడుకోవడం మన బాధ్యత అని రన్నర్లు ప్రపంచానికి తెలియజేశారు" అని అన్నారు. అన్ని స్థాయిల రన్నర్లకు అనుగుణంగా, 5కే, 10కే, 21కే విభాగాల్లో మైండ్ స్పేస్ . రీ ట్ ఈకో రన్ నిర్వహించారు. 18 ఏళ్ల పైబడిన వారికోసం 21కిలోమీటర్ల, 10 కిలోమీటర్ల పరుగు,

8 ఏళ్లు పైబడిన వారి కోసం 5 కిలోమీటర్ల పరుగులో పాల్గొన్నారు. ఫిట్ నెస్ ఔత్సాహికుల నుంచి అనుభవజ్ఞులైన అథ్లెట్ల వరకు ప్రతి ఒక్కరూ పరుగులో పాల్గొన్నారు. అలా, మాదాపూర్‌లో నిత్యం ఉద్యోగులతో సందడిగా ఉండే మైండ్‌స్పేస్ బిజినెస్ పార్క్ రీట్ అంతా పర్యావరణ స్పృహను పెంచే శక్తివతంగమైన కేంద్రంగా మారింది. అథ్లెట్లు, యాక్టివిస్టులు, పర్యావరణ ప్రేమికులతో రన్ అంతా ఉత్సాహంగా సాగింది. పర్యావరణంపై ప్రేమను చాటుకోవడానికి వయసు అడ్డు కాదని ఉండదని నిరూపిస్తూ సీనియర్ సిటీజన్స్ కూడా ఈ పరుగులో పాల్గొని సందడి చేశారు. ఈ ఈవెంట్ పర్యావరణహిత చర్యలకు ప్రాధాన్యత ఇచ్చింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆర్గానిక్ కాటన్ టీ–షర్ట్స్, ప్లాంటబుల్ బిబ్స్ అందించారు. 15 రీఫిల్ స్టేషన్లతో 10వేల లీటర్ల నీటిని అందుబాటులో ఉంచారు. ప్లాస్టిక్‌ను తగ్గించి వ్యర్థాలను 90 శాతం వరకు తగ్గించడానికి, వ్యర్థాలను సక్రమంగా, పర్యావరణ హితంగా నిర్వహించడానికి స్క్రాప్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్ ఈ కార్యక్రమానికి భాగస్వామిగా పనిచేసింది. కాగా, మొత్తం వ్యర్థాలలో 95 శాతం రీసైకిల్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అంతేకాదు, ప్రత్యేకమైన గ్రీన్ స్టేషన్ల వద్ద పరుగులో పాల్గొన్నవారికి మొక్కలు నాటే అవకాశాన్ని కూడా కల్పించారు. 20 మంది స్పాన్సర్లు, జీరో షార్ట్‌కట్స్ తో మైండ్‌స్పేస్ రీట్ ఈకో రన్ విజయం సాధించడమే కాదు, ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది! మైండ్‌స్పేస్ మార్చి 9న ముంబై నగరానికి కూడా పర్యావరణ స్పృహ శక్తిని అందించడానికి ముందుకు కదిలింది. సిద్ధంగా ఉండండి.

## హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో శ్రీ భక్త రామదాసు జయంతి ఉత్సవాల కార్యక్రమం

- ఇకపై ఏటా భక్తరామదాసు జయంతి ఉత్సవాలు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్, మార్చ్ 2 నవభూమి ప్రతినిధి–** శ్రీ భక్త రామదాసు 392 జయంతి ఉత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నది ప్రతి యేటా తమిళనాడు తిరువయ్యార్ లో జరిగే త్యాగరాజ ఆరాధనోత్సవాల మాదిరిగా ఇకపై ప్రతియేటా తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా భక్త రామదాసు జయంతి ఉత్సవాలను నిర్వహిస్తాం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహించే ఈ ఉత్సవాలలో ప్రముఖ సంగీత విద్వాంసులు పద్మశ్రీ డా. యెల్లా వెంకటేశ్వరరావు, పద్మశ్రీ డా. శోభారాజు, కళారత్న పురస్కార గ్రహీతలు హైదరాబాద్ బ్రదర్స్ రాఘవాచారి, హైదరాబాద్ సిస్టర్స్ హరిప్రియ, ప్రేమా రామమూర్తి, కోవెల శాంత, డివి మోహన్ కృష్ణ తదితర ఉద్దండులు పాల్గొనడం సంతోషంగా ఉంది శ్రీ భక్త రామదాసు జన్మించిన జిల్లా నుంచి నేను ఈ రాష్ట్రానికి డిప్యూటీ సీఎం గా ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు చాలా గర్వంగా ఉంది తానిషా పాలనల్లో తహసిల్దారుగా ఉన్న రామదాసు ప్రజల నుంచి వసూలు చేసిన శిస్తు డబ్బులతో శిథిలావస్థలో ఉన్న భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని నిర్మించడంతో తానిషా ప్రభువుల ఆగ్రహానికి గురై గోల్కొండ కోటలో ఖైదీగా మారిన చరిత్ర మనకు తెలిసిందే. ప్రభుత్వ సొమ్మును రామ మందిర నిర్మాణం కోసం దుర్వినియోగం చేశాడన్న అభియోగంతో గోల్కొండ కోటలోని జైలులో ఖైదీగా చేసి, చిత్రహింసలు పెట్టినప్పటికీ తన భక్తిని కోల్పోకుండా కీర్తనలు చేసిన భక్తిపరుడు భక్త రామదాసు భక్త రామదాసును స్ఫూర్తిగా తీసుకొని అనేకమంది సంగీత విద్వాంసులుగా వాగ్దాయకారులుగా ఎదగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్న భక్తి రస వాగ్గేయకారులు కీర్తనలు సంకీర్తనలు మౌఖికంగా ప్రచారం చేసుకుంటూ భవిష్యత్తు తరాలకు అందించాలి ప్రజా ప్రభుత్వం కళలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నది. రాష్ట్రంలో కళలను ముందుకు తీసుకువెళ్లే వారికి అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తున్నది గత దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రంలో సినిమా కళాకారులకు నంది అవార్డులు ఇవ్వలేదు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే సినిమా కళాకారులను ప్రోత్సహించాలని ప్రముఖ వాగ్గేయ కళకారుడు గద్దర్ పేరిట లిగద్దర్ ఫిలిం అవార్డులనులి ఉగాదికి ఇవ్వాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది నాటక రంగంలో రాణిస్తున్న కళాకారులను ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రవ్యాప్తంగా నాటక పోటీలను నిర్వహించి కళాకారులకు అవార్డులు ఇవ్వనున్నాం కొంత మందికి మాత్రమే కళలు సొంతం. భగవంతుడు ఇచ్చిన ఆ కళను ప్రజలకు పంచి కళాకారులు సమాజ వికాసానికి దోహదపడాలి.

## మామునూరు ఎయిర్ పోర్టుకు సంబంధించి పూర్తి వివరాలను ముఖ్యమంత్రికి వివరించిన అధికారులు

**హైదరాబాద్, మార్చ్ 2, నవభూమి ప్రతినిధి–** ఎయిర్పోర్టు భూసేకరణ, పెండింగ్ పనులకు సంబంధించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న సీఎం ఎయిర్ పోర్టుకు సంబంధించి అసంపూర్తిగా ఉన్న భూసేకరణ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం భూసేకరణ పూర్తిచేసి వీలయినంత త్వరగా డిజైనింగ్ కు పంపించేలా చర్యలు తీసుకోవాలన్న సీఎం కొచ్చి విమానాశ్రయం తరహాలో వరంగల్ ఎయిర్ పోర్టు ఉండాలని సూచించిన సీఎం ఎయిర్ పోర్టు వద్ద నిత్యం యాక్టివిటీ ఉండేలా ఎయిర్ పోర్టు డిజైన్ చేయాలని సూచించిన సీఎం విమాన రాకపోకలతో పాటు ఇతర యాక్టివిటీస్ ఉండేలా, వరంగల్ నగరానికి ఎస్సెట్ గా విమానాశ్రయ నిర్మాణం ఉండేలా చూడాలన్న ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తూ ప్రతీ నెలా తనకు ప్రోగ్రెస్ రిపోర్ట్ అందించాలని అధికారులను ఆదేశించిన సీఎం ఈ సందర్భంగా మామునూరు విమానాశ్రయానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు ధన్యవాదాలు తెలిపారు

# వనపర్తి కేడీఆర్ పాలిటెక్నిక్ కాలేజీలో ప్రజాపాలన బహిరంగ సభ

**హైదరాబాద్, మార్చ్2, నవభూమి ప్రతినిధి-** వనపర్తి కేడీఆర్ పాలిటెక్నిక్ కాలేజీ లో ప్రజా పాలన బహిరంగ సభ.. హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి క్రిష్ణారావు, సీతక్క,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి,నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు

# మహిళలకు మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి

## కౌకుంట్ల చంద్రారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్



**నాగారం,మార్చి2,(నవభూమి న్యూస్):** మహిళలకు శుభవార్త.. ప్రస్తుత సమయంలో రెక్కాడితే కానే డొక్కా నిండదు.. అందుకే ఉద్యోగుల వేటలో ఎంతో అలసి సొలసి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న మహిళమణులకు ఇదో మంచి అవకాశం.. మహిళలకు మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి.. అంటూ నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు మెగా జాబ్ మేళా మూడువేల పై చిలుకు ఉద్యోగాలకు ఫోన్ కంపెనీలు లో పని చేయుటకు గాను 18 నుంచి 33 సంవత్సరాల వయసుగల మహిళలకు కొంగరకలాం లోని ఎలక్ట్రానిక్స్ కంపెనీలో పనిచేయుటకు కనీస విద్యార్హతలు పదవ తరగతి పాసైన వారు అర్హులు. అలాగే పికప్ అండ్ డ్రాప్ టిఫిన్, భోజన వసతి కంపెనీ సదుపాయం చేస్తుంది. నెలసరి వేతనం రూ.15వేల నుండి ప్రారంభం. ఆసక్తి కలవారు ఈ నెల 4 వ తేదీన మంగళవారం స్టార్ కన్వెన్షన్ లో ఉదయం 10 గంటల నుండి (శివాలయం గుడి పక్కన మెయిన్ రోడ్డు) విద్యార్హత సర్టిఫికెట్ ఆధార్ కార్డు, మూడు ఫోటోలు, బ్యాంక్ పాస్ బుక్, జిరాక్స్ జత చేసి ఇవ్వాల్సి ఉంటుంది. వీరికి పిఎఫ్ మూడు లక్షల రూపాయల వరకు ఆరోగ్య బీమా సౌకర్యం కూడా కలదు. ఆసక్తి కలవారు సూచించిన ప్రకారము తమ సర్టిఫికెట్లు సమర్పించినచో ఆక్షణమే మిమ్మల్ని అపాయింట్మెంట్ తో మీకు ఉద్యోగం వరిస్తోంది

# రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి

## ఎమ్మెల్యే గాంధీకి విడియా కాలనీ అసోసియేషన్ విజ్ఞప్తి



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 2:** మియాపూర్ డివిజన్ పరిధిలోని విడియా కాలనీలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి వినతిపత్రం ఇచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో కలిసి సమస్యలను వివరించారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం వేసిన రోడ్లు రోడ్లు అన్నీ గుంతలు పడ్డాయని, డ్రైనేజీ రోడ్లపై పొంగిపొర్లుతూ పాదాచారులకు,వాహనదారులకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. వీలైనంత త్వరగా కాలనీలోని రోడ్లు, లింకు రోడ్లు వేయించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన వారిలో విడియా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎంవి రావు,అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# చదువుతో పాటు సంస్కారం నేర్పిన వనపర్తి: సీఎం రేవంత్



**హైదరాబాద్, మార్చ్ 2, నవభూమి ప్రతినిధి-** వనపర్తితో నాకు అనుబంధం ఉంది.. వనపర్తి నాకు చదువుతో పాటు సంస్కారాన్ని ఇచ్చింది.. వనపర్తి నుంచి సర్వం నేను నేర్చుకున్న.. రాజకీయాల్లో నేను రాణించడం లో వనపర్తి పాత్ర ఉంది.. వనపర్తి ప్రాంతంలో ఎన్నటికి తెగిపోని బంధం నాది.. వనపర్తి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా.. తెలంగాణ రాష్ట్రంలో వనపర్తికి ప్రత్యేక గుర్తింపు ఉంది.. ఐదేళ్ల క్రితం వనపర్తి లో గెలిచిన ఎమ్మెల్యే రాజకీయాలను కలుషితం చేశారు. వనపర్తి లో అనేక విద్యాసంస్థలకు కాంగ్రెస్ ప్రభుత్వాలే పునాది వేశాయి. వనపర్తిలో నేను నేర్చుకున్న రాజకీయ చైతన్యం తోనే తెలంగాణ ముఖ్యమంత్రి గా మీ ముందు నిలబడ్డ.. 25 లక్షల 50 వేల రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ జరిగిందా లేదా గుండెలపై చేయి వేసుకొని చెప్పాలి. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయి. మా ప్రభుత్వం ఏర్పడగానే 7625 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 16 వేల మెగావాట్ల కు పైగా పెరిగినా ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా చూస్తున్నాం. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. మహిళలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. యాభై లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం యాభై లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం బీఆర్ఎస్ ,బీజేపీ వాళ్లకి ఆడబిడ్డలు చలాకీ కాల్చి వాత పెట్టాలి. బీఆర్ఎస్, బీజేపీ వాళ్ల కు ఆడబిడ్డ లు గుణపాఠం చెప్పాలి. 150 కోట్ల మంది ఆడబిడ్డలు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం చేశారు..దాని కోసం 4500 కోట్ల రూపాయలు చెల్లించాం. స్వయం సహాయక సంఘాలను కేసీఆర్ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది.. సున్నా వడ్డీ, పావలా వడ్డీ రుణాలు ఇవ్వలేదు. వనపర్తి సాక్షి గా ఈ రోజు 1000 కోట్ల రూపాయల రుణాలను ఆడబిడ్డలకు ఇచ్చాం. రాష్ట్రంలో 65 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయి. స్వయం సహాయక సంఘాలను ఆదుకునే బాధ్యత నాదే. హైటెక్ సిటీ శిల్పారామం పక్కనే స్వయం సహాయక మహిళల కోసం 150 స్టాల్స్ ఏర్పాటు చేశాం. ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థల పక్కనే మహిళా సంఘాలకు మూడున్నర ఎకరాల స్థలం ఇస్తారని ఎప్పుడైనా ఊహించారా..? అదానీ, అంబానీ లే కాదు స్వయం సహాయక మహిళలు కూడా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నాం. 1000 బస్సులను స్వయం సహాయక మహిళలతో కొనుగోలు చేయించి ఆర్టీసీ కి అద్దెకు ఇచ్చేలా చేశాం. ప్రభుత్వ పాఠశాల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు బట్టలు కుట్టే పనిని స్వయం సహాయక మహిళలకు కల్పించాం. ప్రభుత్వ పాఠశాలను నిర్వహించే బాధ్యత ను స్వయం సహాయక సంఘాలకు మహిళలకు ఇచ్చాం.

రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల ను మహిళల పేరుతో ఇస్తున్నాం.

తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగులు క్రియాశీలకంగా పనిచేశారు. 10 యేళ్లలో కేసీఆర్ నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు కాని ఆయన కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయి. ఇందిరమ్మ రాజ్యం లో మొదటి ఏడాదిలోనే 55,163 ఉద్యోగాలు ఇచ్చాం. ప్రభుత్వం వచ్చిన యేడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే మొదటి సారి. 22 వేల టీచర్లకు ప్రమోషన్లు, 35 వేల టీచర్లకు బదిలీలు చేసి వారి సమస్యలు పరిష్కరించాం. పదేళ్ల పాటు కేసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకుని ప్రజల గురించి ఆలోచించలేదు. పదేళ్లలో ప్రాజెక్టులు కడితే మా పాలమూరు ప్రజలు ఎందుకు వలస పోతున్నారు.. వలసలు పోతున్న పాలమూరు ప్రజల గురించి కేసీఆర్ ఏనాడైనా ఆలోచన చేశారా..? పదేళ్లలో పాలమూరును ఎందుకు పూర్తి చేయలేదు.. బీమా,కల్వకుర్తి, నెట్టంపాడు ఎందుకు పూర్తి చేయలేదు..? .ఆర్డీఎస్ ఎందుకు ఎండిపోయింది..? ఎస్ ఎల్ బీసీ పదేళ్ల పాటు పడాగ పెట్టడం తో కుప్పకూలిపోయింది.. ఈ పాపం కేసీఆర్ ది కాదా..? ఆంధ్రావాళ్లు రాయలసీమకు నీళ్లు తరలించుకుపోతుంటే గుడ్లప్పగించి కుంటు కేసీఆర్ చూడలేదా..? ప్రగతి భవన్ కు జగన్ ను పిలిచి పంచభక్ష పరమాన్నం పెట్టి రాయలసీమ ఎత్తిపోతలకు పునాది రాయి వేసింది కేసీఆర్ కాదా..? రోజమ్మ ఇంటికి పోయి రొయ్యల పులుసు తిని రాయలసీమ రతనాల సీమ చేస్తానని కేసీఆర్ అనలేదా..?మహబూబ్ నగర్ ప్రజలు నిన్ను గుండెల్లో పెట్టుకొని ఎంపీ గా గెలిపించుకుంటే కేసీఆర్ ఏం చేశావు..? పాలమూరు ద్రోహి కేసీఆర్.. కృష్ణా జలాలు ఆంధ్రా తరలించుకు పోతున్నారంటే దానికి కారణం కేసీఆర్ దుర్మార్గం వల్లనే . కృష్ణా జలాల కేటాయింపులో తెలంగాణ కు అన్యాయం జరిగేలా సంతకం పెట్టిన దుర్మార్గుడు కేసీఆర్.. ఆ సంతకమే తెలంగాణకు యమపాశంగా మారింది. పాలమూరు రుణం తీర్చుకోవడానికి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యాను.. పాలమూరు ను పడాగ పెట్టింది కేసీఆరే.. నమ్మినందుకు నట్టేట ముంచాడు.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి యేడాది కాకముందే మమ్మల్ని దిగిపోమని బీఆర్ఎస్ సన్నాసులు అంటున్నారు.. పదేళ్ల పాటు అధికారాన్ని అనుభవించి బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారు.. పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే ఓర్వ లేకపోతున్నారు...మా పాలమూరు బిడ్డలకు పరిపాలించే శక్తి లేదా..?


పాలమూరు వాళ్లది అమాయకత్వం కాదు మంచితనం.. తిక్క రేగితే డొక్క చీల్చి డోలు కడతం జాగ్రత్త కేసీఆర్ నువ్వు చెప్పే హరికథలు, పిట్టకథలు నడవు . తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదినది పాలమూరు బిడ్డ జిల్లెల చిన్నారెడ్డి.. నానా కష్టాలు పడి వరంగల్ కు ఎయిర్ పోర్టు తీసుకువస్తే కిషన్ రెడ్డి నేనే తీసుకువచ్చానని చెపుతున్నాడు..మెట్రో విస్తరణ అనుమతులు , మూసీ నది ప్రక్షాళనకు నిధులు , రీజనల్ రింగ్ రోడ్డు కు అనుమతులు , పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు నీటి కేటాయింపులు, కాళేశ్వరానికి నీటి కేటాయింపులు రాకుండా కిషన్ రెడ్డి అడ్డుకున్నాడు.. తెలంగాణ ఏదైనా వస్తే తన ఖాతాలో కిషన్ రెడ్డి వేసుకుంటున్నాడు.. 12 యేళ్ల మోదీ 24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి.. మోదీ తెలంగాణలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడో కిషన్ రెడ్డి లెక్కపెట్టి చెప్పాలి...తెలంగాణలో మోదీ రెండు బోడి ఉద్యోగాలు ఇచ్చాడు..కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు మంత్రి పదవులు ఇచ్చారు..

సికింద్రాబాద్ లో వరదలు వచ్చి కొట్టుకుపోతే కేంద్రం చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదు.. కిషన్ రెడ్డి కడుపు నిండా అసూయ, కుళ్ళు పెట్టుకుని కాళ్లలో కట్టెలు పెడుతున్నాడు ... హైదరాబాద్ కు కేంద్ర మంత్రి వచ్చి సమీక్ష చేస్తే కిషన్ రెడ్డి ఎందుకు హాజరుకాలేదు..? ఢిల్లీ నుంచి కేంద్ర మంత్రి వస్తే గల్లీలో ఉన్న నువ్వు ఎందుకు సమీక్షకు రావు..? నీ దుర్బుద్ధి తెలంగాణ ప్రజలకు తెలుసు..కిషన్ రెడ్డి కడుపు నిండా కుళ్లు పెట్టుకున్నాడు.. రాష్ట్రానికి కావాల్సిన ప్రాజెక్టులు, నిధులపైన అన్ని పార్టీల ఎంపీలతో భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహిస్తారు.. అందరం కలిసి కేంద్రం దగ్గరకు వెళ్లి రాష్ట్రానికి కావాల్సిన నిధులు అడుగుదాం.. నిర్మలా సీతారామన్ తమిళనాడుకు మెట్రో తీసుకువెళ్లింది. కేంద్ర మంత్రి శోభా బెంగళూరు కి మెట్రో తీసుకెళ్లింది..సొంత రాష్ట్రం తెలంగాణ కు కిషన్ రెడ్డి ఎందుకు మెట్రో తీసుకురాడం లేదు..? ఎంత కాలం భయపెడతవు కిషన్ రెడ్డి.. చావు మళ్లీ మళ్లీ రాదు.. చావుకు మేం భయపడం నాకు భేషజాలు లేవు.. నేను స్వయంగా నీ ఇంటికి వచ్చి తెలంగాణ సమస్యలను వివరించాను.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళన చేస్తే కేంద్రం వేల కోట్ల నిధులు ఇస్తోంది.. మూసీ ప్రక్షాళన కు ఎందుకు కిషన్ రెడ్డి నిధులు తీసుకురావడం లేదు..కిషన్ రెడ్డి ఎందుకు పాములా బుస కొడుతున్నవు..ఎందుకు పగ పడుతున్నవు..? తెలంగాణ కు ఏదో ఒకటి చేయాలని మోదీ సానుభూతి తో ఉన్నాడు.. కిషన్ రెడ్డి పగతో ఉన్నాడు.. సైంధవుడిలా అడ్డుపడుతున్నాడు..తన మిత్రుడు కేసీఆర్ అధికారం పోయిందని కిషన్ రెడ్డి బాధపడుతున్నాడు..నేను తెలంగాణను అభివృద్ధి చేయవద్దా..? పాలమూరు అభివృద్ధి కి ఎవరూ అడ్డుపడినా సహించను



## ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా శంషాబాద్‌కి చెందిన వర్ధన్ రాచమల్ల నియామకం




NATIONAL STUDENTS' UNION OF INDIA
Shri Mallikarjun Kharge, President, Indian National Congress Varun Choudhary, National Presid
ATEEK SINGH & MOHMEED FAHAD
UI NATIONAL SECRETARY)
Date:02/03/2025
th The approval of National Incharge , National President the following Telangana State
mmittee are appointed with immediate effect.The Second list will be announced shortly.
e President
Rao Regulapati
te General Secretary
aradhabattu Venu Raj
hiva Rama Krishna Reddy
Mamidala. Rahul Yadav
. Sri Ram Yadav
Boyidi Nagendra babu
. Vardhan
Rachana Reddy
te Secretary
Anupa shekar
Anudeep Vanagarontha
Madanoni Rakesh Mudiraj
Devulapally karunakar goud
ikitha Trivedi
Mahesh Reddy Kurthi
7)Boomannapally Shiva
8)Thalla Sampath
9)Budida Karthikeya
10)Fareed MD
State Joint Secretary
1)Dorthala Suman Gangaputra
2)Cipiri Kundhan Yadav

**రాజేంద్రనగర్ నవభూమి, మార్చి 03-** ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా వర్ధన్ రాచమళ్ళ ను నియమించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ నియోజక వర్గం శంషాబాద్ పురపాలక కు చెందిన రచమళ్ళ వర్ధన్ ను నియమించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ వారికి పార్టీ ఎల్లవేళలో తోడుండి వాళ్ళని ప్రోత్సహిస్తూ వాళ్లకు గుర్తింపునిస్తుందన్నారు. దళిత కుటుంబానికి చెందిన వర్ధన్ రాచమల్లని రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ ఎన్ ఎస్ యు ఐ గుర్తించి పోస్ట్ ఇవ్వడం ఎంతో మంచి నిర్ణయం అన్నారు

## నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్సెల్బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలన

**హైదరాబాద్, మార్చ్ 2, నవభూమి ప్రతినిధి-** ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను బయటకు తెచ్చేందుకు తొమ్మిది రోజులుగా నిర్విరామంగా కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్‌ను ముఖ్యమంత్రి సమీక్షించారు. ముఖ్య మంత్రి వెంట , ఇరిగేషన్ శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు ఉన్నారు.

## స్ట్రీట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే వివేక్



**కుత్బుల్లాపూర్ - మార్చి2: (నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో మిథిలా నగర్ లో స్ట్రీట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో కస్తూరి బాల్రాజ్, కమలాకర్, సాయినాథ్ నేత, రచ్చ చక్రధర్, శ్రీనివాస్ రెడ్డి, జగదీష్ గుప్తా, మురళీకృష్ణ, నారాయణ చౌదరి,



మహేందర్ రెడ్డి మిథిలా నగర్ కాలనీవాసులు సురేష్ మడ్డు, కిరణ్ చక్రవర్తి, సి.రాయుడు, యజ్ఞేష్ రావు, ఎం జనార్దన్ రెడ్డి, భీమేష్ , ప్రవీణ్, డాక్టర్ చారి, విజయ్ వర్మ, హనుమంత రావు, చంద్రమోహన్, రామకృష్ణ కోగటి తదితర నాయకులు

# సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ డ్రైవ్

### ■ 510 చోట్ల పోలీసు విభాగాల దాడులు

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 2:** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని వివిధ విభాగాల పోలీసులు మొత్తం 510 చోట్ల దాడులు జరిపారు. సైబరాబాద్‌లోని అన్ని జోన్ల పరిధిలోని పోలీస్ స్టేషన్లు, ఎస్ఓటి, మహిళా భద్రత, షీ టీమ్‌లు, ఇతర పోలీస్ వింగ్‌ల ద్వారా సంయుక్త ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించారు. సైబర్‌బాద్‌లోని అన్ని జోనల్ డిసిపిల పర్యవేక్షణలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు. ఇందులో ఏకాంత ప్రదేశాలు, ఫామ్‌హౌస్‌లు, పబ్బులు, హుక్కా కేంద్రాలు, వాహన తనిఖీలు, గంజాయి పరీక్షలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, సమయం ముగిసిన తర్వాత నడుపుతున్న సంస్థలు, బహిరంగంగా మద్యం సేవించడం, సామాజిక దురాగతాలకు వ్యతిరేకంగా ప్రత్యేక డ్రైవ్‌లను సైబరాబాద్ పోలీసులు చేపట్టారు.

ఈ ప్రత్యేక డ్రైవ్ లలో గంజాయి పాజిటివ్ కేసులు-14, నిబంధనలు ఉల్లంఘించిన పబ్ కేసులు-2, బహిరంగ మద్యపానం కేసులు-15, ఫామ్‌హౌస్ ఉల్లంఘన కేసు-1, వ్యభిచారం కేసులు-26, గేమింగ్ కేసు-1, లైంగిక వేధింపుల కేసులు-57, మత్తు పదార్థాల వినియోగం కేసులు-2, ఎక్సైజ్ చట్టం కేసులు-6, వాహన సీజ్ కేసులు-4, ట్రిపుల్ రైడింగ్ కేసులు-2, అక్రమ నంబర్ ప్లేట్ కేసులు-18, జూదం కేసులు-1, పిటా చట్టం కేసులు-1 నమోదు చేశారు.









# బౌద్ధ గయా నిర్వహణ బౌద్ధులకే అప్పగించాలి

### ■ సీనియర్ జ్ఞానమాల కమిటీ సభ్యులు పులి అనంత రాజ్



**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి , మార్చి 2 :** బీహార్‌లోని మహా బోధి బౌద్ధ క్షేత్రంలో నిర్వహణ బాధ్యతలను బౌద్ధులకే అప్పగించాలని సీనియర్ జ్ఞానమాల కమిటీ సభ్యులు పులి అనంతరాజ్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . ఆదివారం లోతుకుంట అంబేద్కర్ విగ్రహం వద్ద 104 వ వారం జ్ఞానమాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు . భారతదేశంలో ఎవరి మత విశ్వాసాలు వారికి ఉన్నాయని వారు నిర్వహిస్తున్న అభిమానిస్తున్న మతాలను సంప్రదాయాల ప్రకారం వారికి వారి నిర్వహిస్తున్నారని చెప్పారు . చర్చిలు క్రైస్తవులు నిర్వహించగా హిందువులు దేవాలయాలను నిర్వహిస్తున్నారని , ముస్లింలు మసీదులు ప్రార్థన మందిరాలుగా నిర్వహిస్తున్నారని అలాగే బౌద్ధులు కూడా మహా బోధి బౌద్ధ గాయనిగూడ అంతే పవిత్రంగా భావించి నిర్వహిస్తున్నారని కానీ ప్రస్తుతం అక్కడ బౌద్ధ రేతులు పూజల నిర్వహించడం వల్ల వారి సాంప్రదాయాలకు విఘాతం కలిగిస్తున్నారని చెప్పారు . గత నెల రోజులుగా ఇదే అంశం పైన బౌద్ధులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారని వారు పవిత్రంగా భావించే బౌద్ధ గయ నిర్వహణను వారికి అప్పగించాలని కోరారు కార్యక్రమంలో జ్ఞానమాల కమిటీ సభ్యులు అస శ్రీరాములు, అస శ్రవణ్ కుమార్ లు పాల్గొన్నారు.

**మచ్చ బొల్లారంలో 58 వ వారం జ్ఞానమాల**

ఆదివారం మచ్చ బొల్లారం133డివిజన్ కౌకూర్ గ్రామంలో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వారిఆధ్వర్యంలో 58 వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మహిళా నాయకురాలు శ్రీమతి జక్కుల భాగ్యమ్మ. దొంతులక్ష్మి బాయ్ హెచ్ మంగ. జి నాగమణి.







జయమ్మ. మహనీయులకు పూలమాలలు సమర్పించగా. సీనియర్ అంబేద్కర్ వాదులు జిపి శ్యామ్ రావు. డి ఎం శ్యామ్ రావు

దళిత రత్న పోతరాజు శ్రీనివాస్. (జెబి ఎస్) ఉపాధ్యక్షులు గుమ్మడి బాల నరసింహా. కోశాధికారి మేకల రమేష్. రావుల నరసింహా. బత్తుల దుర్గా దాస్. వై రవి. పిఎస్ దత్త స్వరూప్. మొదలగు వారు పాల్గొని. మహనీయులకు జై భీమ్ నినాదాలు తో ఘనంగా నివాళు లర్పించారు

**తార్నాక చింతల్ బస్తీలో 192 వ వారం జ్ఞానమాల**

ఈరోజు తార్నాక చింతల్ బస్తీలో గల ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి చింతల్ బస్తి స్థానికులు బస్తీ పెద్దలు కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి ప్రతి ఆదివారం విజ్ఞాన పూల మాల వేస్తూ నివాళులర్పించడం ఇది 192 వ వారం గూడ నర్సింగ్ రావు ఎండి అప్సర్ బై నర్సింగ్ రావు మల్లేష్ జరిగింది ఇట్లు జై భీమ్

**మల్కాజ్గిరి ఆనంద్ బాగ్ చౌరస్తాలో 181 వ వారం జ్ఞానమాల**

మల్కాజ్గిరి ఆనంద్ చౌరస్తాలో ప్రభుద్ద భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో విశ్వత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 181 వ వారం నానమాల నిర్వహించారు కార్యక్రమంలో కే రామ్మోహన్ , రాజయ్య, కొలిపాక రవికుమార్ , కొలిపాక నందిని , జస్వంత్ , భాను ప్రసాద్ సద్గురులు పాల్గొన్నారు

## మల్లన్న..ప్రజలను సల్లంగ చూడయ్య : ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ






కుత్బుల్లాపూర్- మార్చి 2 (నవభూమి ప్రతినిధి) నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామివారి కళ్యాణము జాతర మహోత్సవ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ... మహిమాన్విత దైవం మల్లన్న దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, అర్కల అనంత స్వామి, గాజుల రామారం డివిజన్ ప్రెసిడెంట్ విజయ్ రామ్ రెడ్డి, మరియు గ్రామ పెద్దలు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పదవులతో సంబంధం లేకుండా ప్రజల్లో ఉండేవారే నాయకులు : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ - మార్చి2:(నవభూమి ప్రతినిధి) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రసాద్ ఆధ్వర్యంలో మాజీ బిఆర్ఎస్ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యుల కుటుంబ సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.రాజకీయాలలో పదవులు ముఖ్యం కాదని, పదవులు ఉన్నా లేకున్నా ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వారే నిజమైన నాయకులన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## పేదలకు అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించడమే రాందేవ్ ఆసుపత్రి ప్రధాన లక్ష్యం

- ప్రముఖ రేఖీ థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మీ కమలాకర్
- రాందేవ్ రావు ఆసుపత్రిలో నిర్వహించిన ఉచిత డెర్మాటలజీ ఈఎన్‌టీ మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన
- వైద్య శిబిరంలో సుమారు 500 మంది రోగులకు వైద్య పరీక్షలు







కూకట్‌పల్లి, మార్చి 02, (నవభూమి ప్రతినిధి) : పేదలకు అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించడమే ఆసుపత్రి ప్రధాన లక్ష్యమని ప్రముఖ రేఖీ థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మీ కమలాకర్ అన్నారు. కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని రాందేవ్ రావు ఆసుపత్రిలో ఆదివారం నిర్వహించిన ఉచిత డెర్మాటలజీ ఈఎన్ టీ మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించినందుకు తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. సమాజంలోని నిరుపేదలకు అతి తక్కువ ఖర్చులతో నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. అతి తక్కువ వైద్య ఖర్చులతో సమాజానికి సేవ అందిస్తున్న రాందేవ్ రావ్ ఆసుపత్రి యాజమాన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కమలాకర్ మాట్లాడుతూ స్థానికుల అభ్యర్థన మేరకు ఆసుపత్రిలోని మరిన్ని విభాగాలతో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఆసుపత్రి సీఈవో డాక్టర్ యోబు మాట్లాడుతూ నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడంలో రాందేవ్ రావు ఆసుపత్రి ఎప్పుడు ముందుంటుందన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో సుమారు 500 మంది రోగులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారన్నారు. ఈ వైద్య శిబిరంలో చెవి నొప్పి, వినికిడి సమస్య, చెవి నుంచి ద్రవం విడుదల, తల తిరగడం, ముక్కు మూసుకు పోవడం, ముక్కు నుండి రక్తం కారుట, ముక్కు నొప్పి, గొంతు నొప్పి, దగ్గు, చేదు శ్వాస, అలర్జీలకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈఎన్ టి సర్జన్స్ డాక్టర్.శ్వేత, డాక్టర్ లావణ్యలు ఈ వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారన్నారు. డాక్టర్ల సలహ మేరకు అవసరమైన వారికి సిటి స్కాన్ వేయి రూపాయలకు, ఎంఆర్ఐ స్కాన్ రూ.2 వేలకే చేయడం జరిగిందన్నారు. ఈ వైద్య పరీక్షలతో పాటు మొటిమలు, బొల్లి మచ్చలు, మంగు మచ్చలు, గజ్జి, తామర, ఇతర మచ్చలు, దురదలు, దద్దుర్లు, అలర్జీలు, జుట్టు రాలడం, బట్ట తల, చుండ్రు, పేను కొరకడం, గోరు చుట్టు ఇన్ఫెక్షన్ లకు కూడా పరీక్షలు చేయడం జరిగిందన్నారు.డాక్టర్లు సి.స్వాతి, డాక్టర్. కె. శ్రీహర్ష ల పర్యవేక్షణలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. డాక్టర్ల సలహ మేరకు రోగులకు సిబిపి, ఏఈసి, ఐజిఈ, ఎనిమియా ప్రొఫైల్, పిటీఏ, ఐ ఎం పి, ఓఏఈ వైద్య పరీక్షలను ఉచితంగా చేశామన్నారు. వినికిడి పరికరాల కొనుగోలు చేసే రోగులకు ప్రత్యేక రాయితీ ఇస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న డిఎంఓ లకు, అడ్మిన్ మేనేజర్లకు, పారా మెడికల్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు

## మౌలిక వసతుల కల్పనకు కృషి

- మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్





శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 2: మియాపూర్ డివిజన్ పరిధిలోని విడియా కాలనీ, డాక్టర్స్ రెడ్డీస్ కాలనీలో గల పలు సమస్యలు, చేపట్టవల్సిన అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక నాయకులు, కాలనీల వాసులతో కలసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, విడియా, డాక్టర్స్ రెడ్డీస్ కాలనీలలో మౌళిక వసతులు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాలనీల ప్రజలకు అందుబాటులో ఉంటూ రోడ్లు, డ్రైనేజ్, మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, పిఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులను విడతల వారీగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విడియా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.రవీందర్ రెడ్డి, సలహాదారు చుక్క రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి ఆర్.జగన్, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి వి.నరోత్తమ్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎం.శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, రమేష్, సుప్రజ, డాక్టర్స్ రెడ్డీస్ కాలనీ నాయకులు జ్ఞాన శేఖర్, శ్రీకాంత్, శివయ్య, నాగరాజు, రంగారావు, జుక్కల రామారావు, జితేంద్ర రెడ్డి, నరసింహా రావు, భారతి, తదితరులు పాల్గొన్నారు

## చంద్ర నగర్‌లో ఉచిత వైద్య శిబిరం



కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 2:(నవభూమి ప్రతినిధి) చంద్రగిరి నగర్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రషీద్ బిగ్ తో కలిసిఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించిన శ్రీ .ఎస్. పి ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి డివిజన్ గాజులరామారంలో గల చంద్రగిరి నగర్ చౌరస్తాలో ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించిన శ్రీ .ఎస్. పి. ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకుల సొంటిరెడ్డి పున్నారెడ్డి ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ షుగర్, బిపి , ఈసీజీ లాంటి వైద్య సదుపాయాలను పేద బడుగు బలహీనవర్గాలప్రజలుఉపయోగించుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ , నాయకులు లాల్ మహమ్మద్ , రాములు గౌడ్ ,ఆసిఫ్ ,అహ్మద్, సుఖదేవ్, మహేష్ గౌడ్, మరలింగ ,పవన్ పున్నన్న అభిమాన సంఘం అధ్యక్షుడు రాజ్ కుమార్ నాయి తదితరులు పాల్గొనడం జరిగినది

# కరాటే పోటీలకు ఎంపీ వద్దిరాజు ముఖ్య అతిథిగా హాజరు

**హైదరాబాద్, మార్చ్ 2, నవభూమి ప్రతినిధి-** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన కరాటే పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రముఖ సినీ హీరో సుమన్ తల్వార్ కరాటేలో అడుగుపెట్టి 50ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా లెజెండరీ కప్ 2025 పేరుతో ఆదివారం రాష్ట్ర స్థాయి ఛాంపియన్ షిప్ పోటీలు జరిగాయి.ఇండియన్ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు బాలబాలికలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీ.ప్రకాష్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వాహకులు నరేందర్, గణేష్,సంపత్ కుమార్ తదితరులు ఎంపీ రవిచంద్ర, ప్రకాష్,సుమన్ లను గజమాల,శాలువాలతో సత్కరించారు, జ్ఞాపికలను అందజేశారు.కరాటే పోటీలలో ప్రతిభ కనబర్చిన, విజేతలైన వారికి ఎంపీ వద్దిరాజు,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ ప్రకాష్ లు బహుమతులు ప్రదానం చేశారు.

# నాణ్యతతో అద్వితీయ రుచికి చిరునామాగా నాయుడు కిచెన్ నిలవాలి : బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**కుత్బుల్లాపూర్ - మార్చి 2:(నవభూమి ప్రతినిధి)** సాయిబాబా నగర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన "నాయుడు కిచెన్" ను బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నాణ్యతతో కూడిన అద్వితీయ రుచులకు చిరునామాగా నాయుడు కిచెన్" నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్, వెంకటస్వామి, మహమ్మద్ యూసుఫ్, తారా సింగ్, కావాలి రవి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో బర్డ్‌ఫ్లూ కలకలం

**పుల్‌కల్-నవభూమి:** సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో బర్డ్ ఫ్లూ కలకలం రేగింది. వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడటమే ఇందుకు కారణం. సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం బొమ్మారెడ్డిగూడెం సమీపంలోని ఓ పౌల్ట్రీఫాంలో మూడు రోజుల వ్యవధిలో ఏడు వేల కోళ్లు మరణించాయి. మెదక్ జిల్లా కొల్చారం మండలం నాయిని జలాల్‌పూర్‌లోని ఓ కోళ్ల ఫామ్‌లో శుక్ర, శనివారాల్లో కలిపి వెయ్యికి పైగా కోళ్లు వింత వ్యాధితో చనిపోయాయి. దీంతో బర్డ్‌ఫ్లూ వల్లే ఈ కోళ్లు చనిపోయాయనే చర్చ జరుగుతోంది. తన ఫౌల్ట్రి ఫాంలో మూడు రోజుల వ్యవధిలో ఏడు వేల కోళ్లు మరణించడంతో బొమ్మారెడ్డిగూడెం గిరిజన తండాకు చెందిన జదావత్ ప్రవీణ్‌కు పశువైద్యాధికారులను సంప్రదించాడు. ఆ పౌల్ట్రీఫ్రాంను ఆదివారం సందర్శించిన వైద్యాధికారి.. మృతి చెందిన కోళ్లను పరిశీలించి.. కొన్నింటిని పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. అయితే, కోళ్ల మృతికి స్పష్టమైన కారణాన్ని వెల్లడించలేదు. కాగా, ఫిబ్రవరి 23న చౌటకూర్ మండలం తాడ్దానిపల్లి శివారులోని ఓ పౌల్ట్రీఫ్రాంలో 900 కోళ్లు వైరస్ బారినపడి మరణించడం గమనార్హం. ఇక, మెదక్ జిల్లా జలాల్పూర్‌లో సతీష్‌గౌడ్‌కు చెందిన ఫామ్‌లో రెండ్రోజుల వ్యవధిలో వెయ్యి కోళ్లు మరణించగా పశువైద్యాధికారులు సోమవారం ఆ ప్రాంతాన్ని సందర్శించనున్నారు.



# చెరువుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

- గుర్నాథం చెరువు అభివృద్ధి పనుల పరిశీలన
- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 2:** చెరువుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని గుర్నాథం చెరువు సుందరీకరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ గుర్నాథం చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలియచేసారు. చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ (యుజిడి) నిర్మాణం, అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం, పునరుద్దరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని చెప్పారు. చెరువులో తామర పువ్వులను పెంచి కలుషితం కాకుండా చెరువును సుందరీకరించి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని తెలిపారు. చెరువులు కబ్జాలకు గురికాకుండా కాపాడి వాటిని సంరక్షిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ సంస్థ ప్రతినిధులు సంతోష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# గత ప్రభుత్వ నిర్వాకమే టన్నెల్ కూలడానికి కారణం: సీఎం రేవంత్ వెల్లడి

**హైదరాబాద్, మార్చ్ 2, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ ఏర్పడిన తరువాత గత ప్రభుత్వం ఎస్ ఎల్ బి సి టన్నెల్ పనుల విషయంలో నిర్లక్ష్యం వహించింది టన్నెల్ పనులు చేసే సంస్థకు గత ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు పైగా ఆ సంస్థ విద్యుత్ బకాయిలు చెల్లించలేదని విద్యుత్ నిలిపివేశారు విద్యుత్ లేకపోవడంతో టన్నెల్ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు పనులను పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టింది సంస్థకు బిల్లులు చెల్లించి, సాంకేతిక నిపుణులతో చర్చించి సమస్యలు పరిష్కరించాం మిషనరీకి సంబంధించి స్పేర్ పార్ట్స్ అమెరికా నుంచి తెప్పించాం పనులను వేగంగా పూర్తి చేసి నల్లగొండ నీటి సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపాలని మేం చిత్తశుద్ధితో పనిచేస్తుంటే అనుకోకుండా ఈ దుర్ఘటన జరిగింది ఇది అనుకొని ప్రమాదం ఇలాంటి విపత్తులు జరిగినపుడు రాజకీయాలకు అతీతంగా ఏకమై సమస్యను పరిష్కరించుకోవాలి ప్రభుత్వమైనా, ప్రతిపక్షమైనా బాధిత కుటుంబాలపై సానుభూతి చూపించి వారిని ఆదుకోవాలి.. ఆర్మీ, టన్నెల్ ఎక్స్పర్ట్స్ తో సహా 11 డిపార్ట్ మెంట్స్ సహాయక చర్యల్లో పనిచేస్తున్నాయి వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా టన్నెల్లో చిక్కుకున్న ఎనిమిది మంది ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నారో ఇప్పటికీ ఒక అంచనాకు రాలేదు ఈ సమస్య ఒక కొలిక్కి రావడానికి మరో రెండు, మూడు రోజులు పడుతుందని అధికారులు చెబుతున్నారు కన్వేయర్ బెల్ట్ పాడవడంతో లోపల మట్టిని బయటకు తరలించడం ఇబ్బందిగా మారింది రేపటిలోగా కన్వేయర్ బెల్ట్‌ను రిపేర్ చేస్తే లోపల ఉన్న మట్టిని బయటకు తరలించడం సులువు అవుతుంది ఆ ఎనిమిది మంది లోపల ఎక్కడ చిక్కుకుపోయారో, ఎక్కడ మిషనరీ పాడైపోయిందో అధికారులు ఇంకా పూర్తిస్థాయి అంచనాకు రాలేదు ప్రమాదం జరిగిన రోజు నుంచి ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, ప్రస్తుత పరిస్థితిపై సమీక్ష చేశాం ఇది ఒక విపత్తు మనందరం ఏకతాటిపై నిలబడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నా గతంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ లో పవర్ జనరేషన్‌లో ప్రమాదం జరిగితే ఎవ్వరినీ అక్కడికి వెళ్లనివ్వలేదు ఆనాడు పీసీసీ అధ్యక్షుడిగా నేను వస్తే నన్ను జైల్లో పెట్టారు దేవాదుల, కాళేశ్వరం ప్రాజెక్టుల్లో ఎక్కడ మరణించినా ఆనాడు ప్రభుత్వం విపక్షాలను అనుమతివ్వలేదు ప్రభుత్వంలో ఉన్న పెద్దలు అక్కడకు వెళ్ళలేదు కానీ ఇవాళ మేం ఘటన జరిగిన వెంటనే ఉత్తమ్ ని పంపి, కేంద్రంతో సమన్వయం చేసుకుని అన్ని సంస్థలను ఇక్కడికి రప్పించాం ప్రపంచంలోనే అతిపెద్ద టన్నెల్ ఇది మేం మనోధైర్యం కోల్పోలేదు ప్రమాదంలో చిక్కుకున్న వారి కుటుంబాలను ఆదుకోవడంతో పాటు ప్రాజెక్టును పూర్తి చేస్తాం ఈ సమస్య పరిష్కరించేందుకు అవసరమైతే రోబోలను ఉపయోగించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాలనే పట్టుదలతో ఉంది ఇందుకు మీరంతా సహకరించాలని కోరుతున్నానని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయన ఎస్సెల్బీసీ టన్నెల్ వద్దకు వచ్చి పరిశీలించారు.

# దుండిగల్ శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి బోనాల జాతర కార్యక్రమం

- పాల్గొన్న దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు శంబీపూర్ కృష్ణ

**కుత్బుల్లాపూర్- మార్చి :(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ లో ఈరోజు శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి బోనాలు జాతర కార్యక్రమంలో పాల్గొన్న దుండిగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ .ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ బోనాల జాతర మహోత్సవ కార్యక్రమం పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ మాజీ యంపీపీ చిన్నంగి వెంకటేష్ ముదిరాజ్, తాజా మాజీ కౌన్సిలర్లు అమరం గోపాల్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, మాజీ యాంపిటీసీ మహేష్, ఆలయ కమిటీ అధ్యక్షులు తలారి రాజ్ కుమార్ ముదిరాజ్, నాయకులు ఈ శ్రీనివాస్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు మాజీ ఉప సర్పంచ్ చెల్కల లక్ష్మణ్ ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు పిట్ల శంకర్ ముదిరాజ్, నర్సింగ్ రావు, బాలయ్య, అశోక్, ఆంజనేయులు, సత్యనారాయణ, ఉప్పరి కృష్ణ, చిన్నంగి మల్లేష్, నవీన్, జీతయ్య, శ్రీరాములు, వెంకటేష్, యువ నాయకులు నాగరాజు, శివా, సతీష్, టింకు మరియు తదితరులు పాల్గొన్నారు. కిష్టాయిపల్లి శ్రీశ్రీశ్రీ గాలి పోచమ్మతల్లి బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొన్న దుండిగల్ మునిసిపల్ మాజీ కౌన్సిలర్ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మండలం కిష్టాయిపల్లిలో ఈరోజు శ్రీశ్రీశ్రీ గాలి పోచమ్మతల్లి బోనాలు జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ.. ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ బోనాల జాతర మహోత్సవ కార్యక్రమం పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ప్రకాష్ చారి, మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.









## కంది ఐఐటీలో కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి హాజరు

**హైదరాబాద్, మార్చ్ 2, నవభూమి ప్రతినిధి–** సంగారెడ్డి జిల్లా కంది ఐఐటీలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనేందుకు ఆదివారం ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుండి భారత ఉప రాష్ట్రపతి దంపతులు జయదీప్ ధనకర్, సుదేష్ ధనకర్ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయానికి చేరుకున్న ఉప రాష్ట్రపతి దంపతులకు గౌరవ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, పార్లమెంటు సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర డిజిపి జితేందర్, ప్రొటోకాల్ జాయింట్ సెక్రటరీ ఎస్.వెంకట్రావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యుడు విజయ్ సాయి రెడ్డి, ఇతర నాయకులు తదితరులు స్వాగతం పలికారు. ప్రత్యేక హెలికాప్టర్లో ఉపరాష్ట్రపతి దంపతులు కంది ఐఐటీకి బయలుదేరి వెళ్ళారు. సాయంత్రం ఉపరాష్ట్రపతి దంపతులు శంషాబాద్ విమానాశ్రయం చేరుకొని ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లారు

## రోగులకు సేవలందించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

**హైదరాబాద్, మార్చ్ 2, నవభూమి ప్రతినిధి–** రోగులకు సేవలందించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. లకిడికా పూల్‌లోని శ్రీకర హాస్పటల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ,మల్కాజ్గిరి ఎంపీల రాజేందర్ ప్రారంభించారు ప్రజలకు నమ్మకమైన సేవ అందించాలని ఈటెల రాజేందర్ అన్నారు ప్రైవేట్ హాస్పటల్ పట్ల పేద ప్రజలకునమ్మకాలు పెరిగిపోతున్నాయని సామాన్యులకు అందుబాటులో ప్రవేట్ హాస్పిటల్స్ఉండాలని ఆయన కోరారు సేవా భావంతో పనిచేయాలి తప్ప కమర్షియల్ గా పోవద్దని ఆయన సూచనలు ఇచ్చారు హాస్పటల్లోనే అన్ని విభాగాలను సందర్శించి అనేక కార్యాలయాలను ప్రారంభించారు శ్రీకర హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఖైరతాబాద్ కార్పొరేటర్ విజ యా రెడ్డి ఇతర ప్రముఖులు డాక్టర్స్ తదితరులు ఉత్తర సిబ్బంది పాల్గొన్నారు నిర్వాకులు ముఖ్య అతిథులు శాలువాతో ఘనంగా సత్కరించారు

## అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - మార్చి:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్. మున్సిపాలిటీ పరిధిలోని దుందిగల్ లోని పెద్దమ్మతల్లి దేవాలయంలో నిర్వహించిన “అమ్మవారి బోనాల జాతర” కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ పెద్దమ్మతల్లి చల్లని కృపాకటాక్షాలతో ప్రజలంతా అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి ఆలయ వ్యవస్థాపకులు చినంగి వెంకటేశం ముదిరాజ్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, పాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు ఆనంద్, గోపాల్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవి యాదవ్, మాజీ ఎంపిటిసి బండారి మహేష్, నాయకులు కృష్ణ ముదిరాజ్, ఆలయ కమిటీ అధ్యక్షులు రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులు దొంతి మహేష్, ఎస్. వెంకటేష్, పిట్ల సత్యనారాయణ, కొరివి సత్యనారాయణ, కొరివి నవీన్, సిహెచ్. మహేష్ ముదిరాజ్, నర్సింగ్ రావు, ఉప్పరి కృష్ణ పాల్గొన్నారు






## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సాబ్ మాకు రోడ్డు కల్పించండి

- గత 38 ఏళ్ల నుంచి నివాసం ఉంటున్నాం కనీసం దారి కూడా లేదు..?
- మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మీకు మొరపెట్టుకోమని చెబుతున్నారు.. ఇదీ నిజమేనా..?
- ఓవర్సీస్ బ్యాంకు సిబ్బంది అత్యుత్సాహం చూపించడం దేనికి సంకేతం..?
- వంపుగూడ సర్వేనెంబర్ 66లో నుంచి బాలాజీ నగర్‌కు వెళ్లే మార్గంలో దారి కావాలని స్థానికుల డిమాండ్....
- తక్షణమే కాప్రా ఎంఆర్ఓ వంపుగూడ సర్వేనెంబర్ 66లో నివసిస్తున్న ప్రజల అవసరాలను పరిశీలించి దారి కల్పించండి..







**కాప్రా,మార్చి2,(నవభూమి న్యూస్):** ఎల్బీనగర్ జోనల్ కాప్రా సర్కిల్ పరిధి కాప్రా మండలంలో వంపుగూడ సర్వేనెంబర్ 66లో నుంచి బాలాజీ నగర్ కు వెళ్లే మార్గంలో దాదాపు 65 ప్లాట్లు గల యజమానులు ఉన్నాయి. వీటిలో 38 ఇల్లు నిర్మించుకుని వారి కుటుంబాలతో జీవనం సాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కాలనీకి రోడ్డు ఎమర్జెన్సీ సర్వీసు అందిస్తున్నప్పటికీ ఇక్కడ మాత్రం వాటికి దిక్కు లేకుండా పోయిందని, ఈ కాలనీకి అప్రోచ్ రోడ్డు లేదు. ఈ కాలనీకి ఎమర్జెన్సీ సర్వీస్ రావడానికి కూడా దారి లేక నా నా అవస్తలతో ఈ కాలనీలో ప్రతినిత్యం పిల్లలు వృద్దులు బయటికి వెళ్లి రాలేక ఈ సమస్యను ఎవరికి చెప్పుకోలేక నిత్యం నరక యాతనను అనుభవిస్తున్నారు. శ్రీపద్మారావు నగర్ కాలనీకి ఆనుకొని ఉన్న ఓవర్సీస్ బ్యాంక్ కాలనీ సర్వేనెంబర్ 649/పీ కాలనీకి మూడు వైపులా సరిహద్దును నిర్మించారు. అలాగే ఇక్కడ ఒకవైపు ఈస్ట్ సైడ్ గేటెడ్ కమ్యూనిటీ అని చెప్పి వైర్ ఫినిషింగ్ కూడా వేశారు.. ఇది ఎందుకు వేశారని స్థానికులు అడిగితే కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ను వెళ్లి అడుక్కోండి మాకు సంబంధం లేదంటూ బ్యాంకు సిబ్బంది బుకాయించడం ఇప్పుడు సర్వత్రా చర్చానీయమవుతుంది. ఇది గేటెడ్ కమ్యూనిటీ కాదు కాబట్టి వారి కాలనీకి ప్రవేశ ద్వారం ఆగ్నేయ మూలలో ఉన్నందున ఉత్తరం వైపు మరొక గేటు నిర్మించి గత 20 సంవత్సరాలుగా మూసివేసారు. బ్యాంకు కాలనీ ప్రధాన రహదారి మా కాలనీ రోడ్డు నెంబర్ నాలుగు అనుసంధానించే స్పష్టమైన మార్గం ఉందని ఈ విషయాన్ని ఎంసిఎ అధికారులకు వినతిపత్రం అందజేయడానికి స్థానికులు సిద్ధమయ్యారు.

ఈ విషయంపై కచ్చితంగా కాలనీ సమస్యను పరిష్కరించాలని పిల్లలు, వృద్దులకు ఎమర్జెన్సీ సర్వీసులకు టూవీలర్, ఫోర్ వీలర్ రాకపోకలకు దారి లేకుండా పోవడం దీనికి ప్రధానంగా ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావుకు సంబంధించిన భూమి ఇక్కడ ఉన్నందున ఇక్కడ ప్రజలకు కనీస అవసరాలు తీర్చుకునేందుకు కూడా రోడ్డు లేకపోవడం ఇప్పుడు సర్వత్రా విమర్శలకు దారితీస్తుంది. ప్రజల కష్టాలను గుర్తించి ఒక ప్రజాప్రతినిధిగా ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాలలో ఉండి ఇక్కడ నివసిస్తున్న ప్రజలకు కనీసం రోడ్డు సౌకర్యం కల్పించలేని దారుణ పరిస్థితికి నిదర్శనం.. దీనికి అమాయక ప్రజలు భళి కావల్సిందేనా.. అంటూ స్థానిక ప్రజలు, నాయకులు ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు.

## పరారీలో హెబ్రోను చర్చ్ కేసు నిందితుడు రాగి వీరాచారి

- స్థానిక పోలీసులు మరికొందరు చర్చి పెద్దల మద్దతుతోనే నేర కార్యకలాపాల్లో ఆరితేరిన రాగి వీరాచారి



**హైదరాబాద్ 02 మార్చి (నవభూమి):** మాజీ రౌడీ షీటర్ రాగి వీరాచారి ప్రభుత్వ ఉద్యోగుల జీతాలను తస్కరించిన కేసులో ఎస్ ఎల్ పి నంబర్ :679-680 లోని ఆదేశాల ద్వారా కోర్టు సీసీ నంబర్-136/1992 లో ఇచ్చిన దిగువ కోర్టు తీర్పుకు అనుగుణంగా ఉందని పేర్కొంది. దీంతో సుప్రీమ్ కోర్టు కూడా దాని ప్రకారం నిందితుడికి 9 నెలల పాటు కఠినమైన జైలు శిక్ష విధించబడడం సరియినదే తీర్పు చెప్పింది. గౌరవ సుప్రీంకోర్టు ఆర్డర్ ను మాజీ రౌడీ షీటర్ రాగి వీరాచారి తుంగలో తొక్కి ప్రస్తుతం పరారీలో ఉన్నారు. ఫిబ్రవరి 24వ తారీఖున 2025 జిల్లా కోర్టు కల్పించుకొని మరొకమారు రాగి వీరాచారి అనే నిందితుడిని పట్టుకొని శిక్షించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది . ఫిబ్రవరి 27న మధ్యాహ్నం వరకు హైదరాబాద్ లో యదేచ్ఛగా తిరిగిన రాగి వీరాచారి హఠాత్తుగా కనబడకుండా పోవడం వెనుక స్థానిక చిక్కడపల్లి ముషీరాబాద్ పోలీసుల ప్రమేయం ఉందని హెబ్రోన్ చర్చి భక్తులు వాపోతున్నారు. రాగి వీరాచారి అనే ఈ కరుడుగట్టిన నేరస్తుడి ప్రస్థానం కొత్తగూడెంలోని బొగ్గు దొంగతనంతో మొదలు పెట్టి ఎర్రచందనం, ఆ తర్వాత ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు ఆ తర్వాత ఇంకా ఎన్నో రకాల దోపిడీలు దొంగతనాలు చెక్ బౌన్స్ కేసులు నమోదై ఉన్నాయని ఆరోపించారు. రాగి వీరాచారి నేర చరిత్రను చూసిన అప్పటి నలగొండ జిల్లా ఎస్పీ అతని మీద రౌడీషీట్ ఓపెన్ చేశారు. నల్లగొండ జిల్లా నుండి హైదరాబాద్ కు మకాం మార్చి, దొంగతనాలు చేసి కేసులు ఎదుర్కొనే బదులు ఈజీగా దోపిడీ చేసే మార్గాన్ని ఎంచుకొని ఒక మత సంస్థలోకి అక్రమంగా జొరబడి కోర్టు కేసులు చూస్తాను అని పెద్దలను ఒప్పించి మరో నయింగా అవతరించాడని వాపోయారు . ఇక్కడ కూడా క్రిమినల్ నేరాలకు పాల్పడుతూనే ఉన్నాడు, కిడ్నాప్, బ్లాక్ మెయిల్, మోసం, భౌతిక దాడులతో, వ్యవస్థీకృత నేరస్థుడుగా స్థిరపడి కోట్ల నిధులను దోచుకోవడం వంటి నేరాలకు పాల్పడుతున్నాడు. రాగి వీరాచారి మాజీ రౌడీ షీటర్, నేను మారిపోయాను, నాలో పరివర్తన వచ్చిందని పోలీస్ అధికారులను నమ్మించి రౌడీ షీట్ క్లోజ్ చేయించుకున్నాడు. చెక్ బౌన్స్ కేసులో ఐపి పెట్టుకొని రెండు జతల బట్టలు రెండు గిన్నెలు మాత్రమే ఉన్నాయి అని కోర్టును నమ్మించిన వ్యక్తి ఈరోజు వందల కోట్ల రూపాయల ఆస్తులను ఎలా సంపాదించాడు !? హెబ్రొన్ చర్చి భక్తులు సమర్పిస్తున్న కానుకలను రూ.100 ల కోట్లు యదేచ్ఛగా దోచుకుంటూ పెట్రోల్ బంకులు, నల్లగొండ జిల్లాలో రెడీమిక్స్ కంపెనీ, టింబర్ డిపోలు, అలాగే మిర్యాలగూడలో అపార్ట్మెంట్లు, హైదరాబాదులోని వనస్థలిపురంలో స్థలాలు, ఇళ్లు ముషీరాబాద్ లో ఎన్నో అపార్ట్మెంట్లు, తన కోసం 2 లగ్జరీ కార్లు, కొడుకుకో కారు తన భార్యకో కారు మనమరాళ్లకు కారులు ఇంకా ఎన్నో ఇంత తక్కువ సమయంలో ఎలా సంపాదించగలిగారు? ఈ నేర చరిత్ర ఉన్న ఈ వ్యక్తికి తీన్మార్ మల్లన్న, దీపక్ జాన్ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ అలాగే ఢిల్లీ మాజీ కాంగ్రెస్ మైనారిటీ వింగ్ నేత అనిల్ థామస్ సంపూర్ణ సహకారం అందించారు ఎందుకు? వీరు స్థానిక పోలీస్ ను మేనేజ్ చేసి రాగి వీరాచారిని చట్టానికి దొరకకుండా మేనేజ్ చేస్తూ, తప్పిస్తూ ఉన్నట్లుగా హెబ్రోను చర్చి భక్తులు అనుమానిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పోలీస్ డిపార్ట్మెంట్ కళ్ళు తెరిచి తగిన చర్యలు తీసుకోకపోతే ఇతని నేరాలు తీవ్రమయ్యే ప్రమాదం పొంచి ఉంది. అలాగే ఎన్నో చర్చిలకి ఆస్తి మాన ప్రాణ నష్టాలు జరిగే అవకాశం ఉంది. శనివారం పోలీసులు సహకారంతో తప్పించుకున్న ఈ వ్యక్తి అదే రాత్రి బెంగళూరులో కూడా ఒక చర్చిపోయి దాడి చేసి అక్కడ ఉన్నటువంటి కానుకలు పెట్టెను దొంగతనం చేసి తిరిగి వాళ్లపైనే ఇవే ఫోర్జరీ డాక్యుమెంట్లు సహకారంతో అక్కడ పోలీసులను కూడా బురిడీ కొట్టించి తిరిగి అదే చర్చి వాళ్లపై కేసు పెడుతున్నట్టుగా ప్రచారం ఉందని ప్రచారం జోరుగా వినిపిస్తుంది . ప్రస్తుతం రఘువీరాచారి అతని అనుచరులు పరారీలో ఉన్నట్లు సమాచారం.

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ టి డబ్ల్యూజెఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా ఒక ట్రేడ్ యూనియన్‌గా రాష్ట్ర కార్మికశాఖలో గుర్తింపు పొందిన సంఘం

**హైదరాబాద్, మార్చ్ 2, నవభూమి ప్రతినిధి–** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా ఒక ట్రేడ్ యూనియన్ గా రాష్ట్ర కార్మికశాఖలో గుర్తింపు పొందిన సంఘం. జర్నలిస్టుల సమస్యలపై నిబద్ధతతో నిరంతరం పోరాడుతున్న ఏకైక జర్నలిస్టు సంఘం ఇదే అన్న విషయం మీ అందరికీ తెలిసిందే. ఇతర జర్నలిస్టు సంఘాల మాదిరిగా ప్రభుత్వ పక్షాన ఉండకుండా, కేవలం జర్నలిస్టుల పక్షాన మాత్రమే ఉండి సమస్యలపై పోరాడుతున్న సంఘం ఇది. ప్రస్తుతం రాష్ట్రవ్యాపితంగా ఈ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుంది. కావున మీరు కూడా వర్కింగ్ జర్నలిస్టులుగా ఈ సంఘంలో సభ్యులుగా చేరి మన హక్కుల సాధన కోసం జరిగే పోరాటాల్లో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాను. సభ్యత్వ రుసుము రూ. 200/- మాత్రమే.

సభ్యత్వ నమోదు: తేదీ 03-03-2025 నుండి తేదీ. 10-03-2025 వరకు

సమయం:- ఉదయం 11నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు

స్థలం:- జి హెచ్ జె హౌసింగ్ సొసైటీ ఆఫీస్, కాలనీ, వనస్థలిపురం, హైదరాబాద్

గమనిక:- సొసైటీ గుర్తింపు కార్డు తీసుకోని సభ్యులు ఈనెల 03 నుంచి 10 తేదీ వరకు తీసుకోవచ్చు

## మీడియా.. ప్రజల పక్షం ఉండాలి

**-బీజేపీ నేత, ఎంపీ డీకే అరుణ**

**-నారాయణపేటలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యాలయం, ఎల్ఎస్‌టీవీ స్టూడియో ప్రారంభం**




**హైదరాబాద్, మార్చ్ 2, నవభూమి ప్రతినిధి–** సమాజంలో మీడియా పాత్ర చాలా విలువైనదని, మీడియా రంగం ప్రజల పక్షం ఉండాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అన్నారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా కార్యాలయాన్ని, ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు,సీనియర్ జర్నలిస్టు లొట్టి శ్రీను ఏర్పాటు చేసిన ఎల్ ఎస్ టీవీ ఛానెల్ ను ఆమె ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,గుడిగ రఘు,బండి విజయ్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీక అరుణ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ప్రతిబింబింప జేయటంలో ఎల్ ఎస్ టీవీ ముందుండాలని, సామాన్యుల సమస్యలు వెలుగు చూసేలా కృషి చేయాలని సూచించారు. పాలకులు చేసే తప్పిదాలను మీడియా ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్ళి ప్రజల పక్షాన నిలవాలని అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో మీడియా రంగం మరింత విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ తరం పాత్రికేయులు వార్తల సేకరణ పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. జర్నలిస్టులు చైతన్యవంతంతో ప్రజల తరపున నిలవాలని అన్నారు. వెనుకబడిన జిల్లాగా ఉండే నారాయణపేట జిల్లాలో జర్నలిస్టులు మరింత చైతన్యంతో ముందుకు సాగాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి,ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మహ్మద్ రఫీ, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు లొట్టి శ్రీను, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శిమాధవ్, కోశాధికారి లింగం పాల్గొన్నారు

## మహిళలు సమాజంలో సామాజిక సేవ కార్యక్రమాలలో ప్రముఖ పాత్ర పోషించాలి

- శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్‌పర్సన్ ఇందుమతి శ్రీరంగం
- ఘనంగా ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్‌లో ఉమెన్ ఇంటర్నేషనల్ సమ్మిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్, బీ2బి ఎక్స్పో 2025
- 108 మంది మహిళా వ్యాపారవేత్తలకు శక్తి అవార్డులు ప్రదానం
- మహిళలకు మద్దతు అందించేందుకు శ్రీరంగం ఫౌండేషన్ కట్టుబడి ఉంది
- మహిళా సాధికారత, విద్య, ఆరోగ్య సంరక్షణ, సామాజిక అభివృద్ధిలో సేవలు అందించేందుకు విశేష కృషి

**కూకట్‌పల్లి, మార్చి 02, (నవభూమి ప్రతినిధి) :** మహిళలు సమాజంలో సామాజిక సేవ కార్యక్రమాలలో ప్రముఖ పాత్ర పోషించాలని శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్‌పర్సన్ ఇందుమతి శ్రీరంగం అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్‌లో ఉమెన్ ఇంటర్నేషనల్ సమ్మిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్, బీ2బి ఎక్స్పో 2025 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్‌పర్సన్ ఇందుమతి శ్రీరంగం హాజరై మహిళా వ్యాపారవేత్తలకు, బీ2బీ కార్యక్రమాలకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీరంగం ఫౌండేషన్, మహిళా పారిశ్రామిక వేత్తల సమాఖ్య మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా భవిష్యత్తులో ఇద్దరు సంస్థలు కలిసి నూతన మహిళా పారిశ్రామిక వేత్తల అభివృద్ధికి, వ్యాపార అవకాశాల విస్తరణకు సహకరించనున్నాయన్నారు. అనంతరం 108 మంది మహిళా వ్యాపారవేత్తలకు శక్తి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సమ్మిట్‌లో శ్రీరంగం ఫౌండేషన్ తరపున రెండు రోజులపాటు పూర్తిగా పాల్గొని మహిళా వ్యాపారవేత్తల అభివృద్ధికి మద్దతుగా ఫౌండేషన్ చేసే కృషిని వివరించారు. మహిళా పారిశ్రామిక వేత్తల సమాఖ్య తో కలిసి పని చేయడం ద్వారా మరిన్ని మహిళలకు మద్దతు అందించేందుకు శ్రీరంగం ఫౌండేషన్ కట్టుబడి ఉందని ఆమె వెల్లడించారు. శ్రీరంగం ఫౌండేషన్ మహిళా సాధికారత, విద్య, ఆరోగ్య సంరక్షణ, సామాజిక అభివృద్ధిలో విశేష సేవలు అందిస్తున్న సంస్థ అని అన్నారు. మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించడంలో శ్రీరంగం ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో 40 పైగా బయ్యర్లు (ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థలు), 70 పైగా సెల్లర్లు పాల్గొన్నారు.





## తెలుగు సంస్కృతిక కళలను భావితరాలకు అందించేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలి

- ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ
- కూచిపూడి నృత్యంలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు అవార్డులు

**కూకట్‌పల్లి, మార్చి 02, (నవభూమి ప్రతినిధి) :** తెలుగు సంస్కృతిక కళలను భావితరాలకు అందించడానికి తల్లిదండ్రులు కృషి చేయాలని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కూచిపూడి నృత్య కళా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు నగరంలోని బిర్లా భాస్కర ఆడిటోరియంలో కళాకర్ తెలుగు టీవీ, శివనంది అవార్డ్స్ 2025 ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవానికి ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నృత్య పోటీలలో హైదర్ నగర్ లోని రుహాని కూచిపూడి నృత్య అకాడమీ నిర్వాహకురాలు నేరెళ్ల కల్పన ఆధ్వర్యంలో నిర్వహించిన బిందు మాధవి,



భావనల తోపాటు పలువురు చిన్నారులు నృత్య ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కూచిపూడి నృత్యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు దైవజ్ఞ శర్మ అవార్డులు ప్రధానం చేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగువారిపై ఉందన్నారు. చిన్న వయస్సులోనే అద్భుతమైన ప్రతిభ కనబరిచిన రుహనా కూచిపూడి నృత్య అకాడమీ బృందాన్ని ఆయన ఆశీర్వదించారు. కూచిపూడి నృత్యాన్ని ప్రోత్సహిస్తున్న రుహాన కూచిపూడి నృత్య అకాడమీ నిర్వాహకులను ఆయన అభినందించారు. చిన్నారులు తమ వయస్సుతో సంబంధం లేకుండా అద్భుతమైన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రదర్శించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాఖర్ తెలుగు టీవీ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# జగద్గిరిగుట్ట బస్ డిపో కోసం స్థానికుల పోరాటం

■ తక్షణ చర్యల కోసం డిమాండ్



**కుత్బుల్లాపూర్ - మార్చి 2:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ సెంబ్లీ పరిధిలోని జగద్గిరిగుట్ట ప్రాంతంలో పాత బస్ డిపో స్థితిగతులు దయనీయంగా మారాయి. బస్సులను పార్కింగ్ చేసేందుకు తగిన స్థలం లేకపోవడంతో పాటు, రాత్రిపూట వివిధ జిల్లాల నుండి వచ్చే సుమారు 40 బస్సులకు పార్కింగ్ కష్టతరంగా మారింది. ఉదయం, సాయంత్రం పీక్ అవర్స్‌లో బస్టాండ్ ప్రాంతంలో తీవ్రమైన ట్రాఫిక్ సమస్యల కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దశాబ్ద కాలంగా స్థానిక ప్రజలు హెచ్ఎంటీ స్థలంలో కొత్త బస్ డిపో నిర్మించాలని నిరంతరం డిమాండ్ చేస్తున్నారు. 2017 ఎంపీ ఎన్నికల సమయంలో అప్పటి మంత్రి కేటీఆర్ మరియు స్థానిక ఎమ్మెల్యే వివేకానంద కొత్త డిపో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, దాన్ని అమలు చేయకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.నూతన బస్ డిపో నిర్మాణానికి సంబంధించి ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని, ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ ఆకుల సతీష్ టీం మరియు జగద్గిరిగుట్ట బస్ డిపో సాధన సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. మెనీ తెలంగాణగా పేరొందిన జగద్గిరిగుట్టకు 10 ఎకరాల్లో నూతన బస్ డిపో నిర్మించి ప్రజలకు వాహన సౌకర్యాన్ని అందించాలి, అని అన్నారు.ఈ కార్యక్రమంలో జయశంకర్ గౌడ్, ఆంజనేయులు, అమలేశ్వరి, శ్రీనివాస్ గౌడ్, అరుణ్ రావు, సుభాష్, లానా, విశాల్, పనింద్ర, సంతోష్, శివ గౌడ్, ఈశ్వర్ రెడ్డి, మురళి పాల్గొన్నారు





# విద్యార్థులు విద్యతో పాటు సామాజిక బాధ్యతలను అర్థం చేసుకోవాలి

■ హై కోర్టు న్యాయమూర్తి జె.శ్రీనివాస రావు

■ లార్డ్స్ హైస్కూల్‌లో ఘనంగా 20వ వార్షికోత్సవం

■ ఆకట్టుకున్న నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు

**ఇబ్రహీంపట్నం, మార్చి 2 (నవభూమి ప్రతినిధి):** విద్యార్థులు విద్య, శాస్త్రీయ దృక్పథంతో పాటు సామాజిక బాధ్యతలను అర్థం చేసుకోవాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జె శ్రీనివాస రావు సూచించారు. లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ బడంగపేట్ లో 20వ వార్షికోత్సవ వేడుకలు రిథం 2025 శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్దాల బీరప్పగారు, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆయన ఫస్ట్ వైస్ గవర్నర్ లైన్స్ క్లబ్ జి మహేంద్ర కుమార్ రెడ్డి, నీలోఫర్ హాస్పిటల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం శాంతిలతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే విద్యార్థులు క్రమశిక్షణ, సమయస్ఫూర్తిని అలవర్చుకోవాలని అన్నారు. జీవితంలో త్వరగా ఉన్నత స్థాయిల్లో స్థిర పడాలనుకునే విద్యార్థులు చదువులపై ధ్యాస పెంచాలన్నారు. సమయాన్ని వృధా చేయకుండా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి తాము ఎంచుకున్న రంగంలో నిష్ణాతులు కావాలని సూచించారు. లార్డ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ తల్లిదండ్రులకు లార్డ్స్ యాజమాన్యంపై ఉన్న అమితమైన నమ్మకం, వారి ప్రోత్సాహంతో అధ్యాపక బృందం అహర్నిశల కృషి, పిల్లల పట్టుదల తమ ఈ విజయానికి కారణాలని అన్నారు. విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించే విషయాల్లో ముందు ఉంటామని తెలిపారు.

ముందుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సభా ప్రాంగణం కిక్కిరిసింది. సాంస్కృతిక ప్రదర్శనలు, పురస్కారాల విభాగాలు, ప్రేరణాత్మక ఉపన్యాసాలతో ఈ ఉత్సవాలు చైతన్యవంతంగా సాగాయి. పారంపర్య నృత్యాలు, దేశభక్తి గీతాలు, పర్యావరణ సంరక్షణపై స్కిట్లు, ఆధునిక నృత్యాలు ప్రేక్షకులను మైమరిపించాయి.

విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాలలో విశిష్ట సాధన చేసిన విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ రామకృష్ణ, రేఖాన్ కన్స్ట్రక్షన్ చైర్మన్ నారాయణ, మురళీ, లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ శ్రీలత, డిన్ సతీష్ కుమార్, బడంగ్ పేట్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ సంతోష్, లార్డ్స్ ఐఐటీ బ్రాంచ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ప్రైమరీ బ్లాక్ ఇన్చార్జ్ రేఖ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









## విద్యతో పాటు విద్యార్థులకు విహార యాత్రతో జ్ఞానం



**ఇబ్రహీంపట్నం, మార్చి 2 (నవభూమి ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని వివిధ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులను ఆదివారం విహార యాత్రకు తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు విలాసాలు, వినోదాలు అవసరమని అన్నారు. ఎలాంటి విలాసాలకు, వినోదాలకు అలవాటు పడొద్దు, ఎలాంటి వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు నేర్పేందుకు విహార యాత్రలు ఉపయోగ పడతాయని అన్నారు. తెలంగాణ రాష్టంలో చూడదగ్గ ప్రదేశాలు పాఠ్య పుస్తకాలలోనే కాకుండా నేరుగా చూపిస్తే పిల్లల మెదడు చురుగ్గా పనిచేసి తొందరగా నేర్చుకుంటారని చెప్పారు. పిల్లలను ఎప్పుడు చదువు మీదనే కాకుండా ఇలాంటి విహార యాత్రకు వెళితే మనసు ప్రశాంతంగా ఉంటుందని తల్లిదండ్రులు అర్థం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్వప్న, ఉపాధ్యాయులు శోభారాణి, సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## 21కే రన్ ప్రారంభించిన తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వైస్ చెర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డా. విష్ణు వర్ధన్ రెడ్డి

**ఖైరతాబాద్ మార్చి 2 (నవభూమి ప్రతినిధి)-** ఈ రేస్ వ్యర్థాలను తగ్గించడం, చెట్లు నాటడం, మరియు ఒక పరుగుతో నిజమైన ప్రభావాన్ని చూపించడం ద్వారా పర్యావరణ మార్పు కోసం ఉద్యమాన్ని సమర్థించింది. ఇది కేవలం ఒక పరుగేగాక, హైదరాబాద్ ప్రజలు కలిసి ప్లానెట్-ఫస్ట్ భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేయడానికి ముందుకు వచ్చారు. ఈ ఈవెంట్ను ముఖ్య అతిథులు ఫ్లాగ్ ఆఫ్ చేశారు- 21ఖ రన్ను డా. ఈ విష్ణు వర్ధన్ రెడ్డి, వైస్ చెర్మన్ మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ప్రారంభించారు 10 రన్ను జయేష్ రంజన్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఐటీ సి అండ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్ కామర్స్ తెలంగానా గవర్మెంట్ మరియు శ్రావణ్ కుమార్ గోనీ, సీఓఓ, ఏపీ తెలంగాణ, కే రహేజ కార్ప్. ప్రారంభించారు. వారు మన రోజువారీ జీవితాల్లో స్థిరమైన ఆచరణలను స్వీకరించడం ఎంత ముఖ్యమో నొక్కి చెప్పారు.రేడియో మిర్చి నుండి ఆర్జే స్వాతి ఆర్జే గౌరికా ఎనర్జీని పెంచుతూ, ప్రేక్షకులను ఉత్సాహపరిచారు. అలాగే, ఈ వేదిక వద్ద సెలబ్రిటీలు చాందినీ చౌదరి విక్రాంత్ రెడ్డి కూడా కనిపించారు.

## ఉప రాష్ట్రపతికి ఎంపీ వద్దిరాజు స్వాగతం

**హైదరాబాద్, మార్చ్ 2, నవభూమి ప్రతినిధి-** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్ కు శంషాబాద్ విమానాశ్రయంలో ఆదివారం మధ్యాహ్నం ఘన స్వాగతం పలికారు.సంగారెడ్డి జిల్లా కందిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)లో జరిగే కార్యక్రమానికి హాజరయ్యేందుకు గాను ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్ తన ధర్మపత్ని డాక్టర్ సుధేష్ ధనఖర్ తో కలిసి ఢిల్లీ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోగా ఎంపీ రవిచంద్ర పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి వారికి హృదయపూర్వక స్వాగతం చెప్పారు

## సీపీఎం సానుభూతిపరాలు సత్యవతి మృతి

**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 2:** మండలంలోని తల్లంపాడు గ్రామానికి చెందిన సీపీఎం సానుభూతిపరురాలు ఎరబోయిన సత్యవతి (54) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. సత్యవతి మృతదేహాన్ని సీపీఎం సీనియర్ నాయకులు బత్తినేని వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి సందర్శించి సత్యవతి మృతదేహంపై ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు.

## మాజీ స్పీకర్ శ్రీపాద రావుకు కాంగ్రెస్ నేతల నివాళి





**అబ్దుల్లాపూర్ మెట్, మార్చి 2 (నవభూమి ప్రతినిధి):** తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు 88 వ జయంతి వేడుకలను తుర్కయాంజాల్ మున్సిపల్ కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డితో పాటు కాంగ్రెస్ శ్రేణులు శ్రీపాదరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు కొత్తకుర్మ మంగమ్మ, మాజీ కౌన్సిలర్లు కోషిక ఐలయ్య, కాకుమాను సునీల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్తకుర్మ శివ కుమార్, సామ భీమ్ రెడ్డి, పూజారి శంకర్ గౌడ్, కుంట గోపాల్ రెడ్డి, మేతరీ దర్శన్, ముత్యాల రాజశేఖర్, బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఎస్బిఐ ఏటీఎంలో భారీ చోరీ..

### రూ. 30 లక్షల అపహరణ





**ఇబ్రహీంపట్నం, మార్చి 2 (నవభూమి ప్రతినిధి):** గుర్తు తెలియని నలుగురు దుండగులు ఏటీఎం చోరీ చేసి రూ.30 లక్షలు ఎత్తుకెళ్లిన ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం అర్ధ రాత్రి చోటుచేసుకుంది. బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదుతో ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయ్యింది. ఈ అనఘటనకు సంబంధించిన వివరాలు.. ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని రావిర్యాల గ్రామంలో ఎస్బీఐ ఏటీఎం చోరీకి గురైంది. ఓ కారులో వచ్చిన నలుగురు గుర్తుతెలియని దుండగులు ముందుగా సీసీ కెమెరాలకు స్ప్రే కొట్టి ఎమర్జెన్సీ సైరన్ మోగకుండా సెన్సార్ వైర్లను కట్ చేశారు. కట్టర్, ఇనుపరాడ్ల సహాయంతో ఏటీఎంను పగలకొట్టి డబ్బులు దోచుకొని పారిపోయారు. సినీ ఫక్కీలో ఈ చోరి జరగడం తీవ్ర కలకలం రేపింది. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఏటీఎంను పరిశీలించారు. మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, ఏసీపీ కేపీవీ రాజుల నేతృత్వంలో ఆదిభట్ల పోలీసులు చోరీ చేసిన దుండగుల కోసం బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నట్లు సమాచారం.

## విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్లు పెన్నుల పంపిణీ

**గార్ల, నవభూమి, మార్చి 2:** గార్ల కస్తూరి బా గాంధీ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు ఆదివారం కిసాన్ పరివార్ సంస్థ సిఈఓ వివేక్ పంపిణీ చేశారు. తొలుత గార్ల పోలీస్ స్టేషన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి వివేక్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

## ప్రతి సంవత్సరం మార్చి 3వ తేదీని

# ప్రపంచ శ్రవణ దినోత్సవంగా జరుపుకుంటారు

■ **ఇది చెవిటితనం నివారణ కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ వార్షిక ప్రచారం, డాక్టర్ సతీష్ సకినల**







**ఖైరతాబాద్ మార్చి 2 (నవభూమి ప్రతినిధి)–** మీరు 'చెవిటితనం' అనే పదాన్ని విన్నప్పుడు మీ మనస్సులో ఏమి వస్తుంది?చెవిటితనం లేదా వినికిడి లోపం యొక్క నిర్వహణ మరింత అధునాతనమైనది మరియువిజయవంతమైన చేరికలో సహాయ పడుతుంది.ప్రతి సంవత్సరం మార్చి 3వ తేదీని ప్రపంచ శ్రవణ దినోత్సవంగా జరుపుకుంటారు మరియు ఇది చెవిటితనం నివారణ కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ వార్షిక ప్రచారం.నా వినికిడిని ఎలా రక్షించుకోవాలి? పెద్ద శబ్దాలను నివారించడం, కచేరీల సమయంలో లేదా స్టేడియంలో ఆట సమయంలో ఇయర్మఫ్స్ ధరించడం వంటి సాధారణ చర్యలను అనుసరించండి.శ్రవణ పరికరాల వాడకాన్ని పరిమితం చేయడం లేదా దానిలోని వాల్యూమ్ స్థాయిలను గుర్తుంచుకోవడం.

చెవి కాలువ లోపల నూనె లేదా నీరు పోయడం లేదు.మీ చెవులను శుభ్రం చేయడానికి పదునైన వస్తువులను చొప్పించకపోవడం మరియు ధూమపానం మానేయడం దీనికి మంచి ప్రారంభం.కానీ మనం నివసిస్తున్న ధ్వనించే ప్రపంచంలో, మీ వినికిడి సామర్థ్యాన్ని తనిఖీ చేయడానికి క్రమానుగత ఆడియోలాజికల్ మూల్యాంకనం చేయడం ఉత్తమ మార్గం. మాస్టర్ హెల్త్ చెకప్లు దృష్టి మరియు దంతాలను కలిగి ఉన్న ఒక ప్రమాణంగా మారాయి, కాబట్టి వినికిడి ఎందుకు కాదు?

**వినికిడి లోపంతో జన్మించిన పిల్లల సంగతేంటి?**

2024 అధ్యయనం ప్రకారం, ప్రతి 1,000 మంది నవజాత శిశువులలో, ఐదుగురు శాశ్వత వినికిడి లోపంతో జన్మించారని అంచనా.

వినికిడి నవజాత శిశువుకు ధ్వని ప్రపంచాన్ని తెరుస్తుంది,పిల్లలు పర్యావరణంతో అనుసంధానమై ఉండి, శబ్దాలు ఎలా చేయాలో, చివరికి ఎలా మాట్లాడాలో నేర్చుకుంటారు.అత్యంత శక్తివంతమైన కాలం ఒక సంవత్సరం వయస్సు వరకు ఉంటుంది. కాబట్టి, వినికిడి నష్టం కోసం జోక్యం ఈ వయస్సులో ఉండాలి.నవజాత శిశువుకు తక్షణ జోక్యం అవసరమా కాదా అని గుర్తించడంలో ఇది సహాయపడుతుంది.

అనేక దేశాలు నవజాత శిశువుల వినికిడి పరీక్షను కలిగి ఉన్నాయి, కానీ భారతదేశంలో, కొన్ని రాష్ట్రాలు దీనిని అమలు చేయగా, మరికొన్ని దేశాలు దాని వైపు కృషి చేస్తున్నాయి.వినికిడి లోపం ఉన్న శిశువులను గుర్తించడం, చికిత్స చేయడం మరియు పర్యవేక్షించడం కోసం పనిచేసే గ్లోబల్ కమిటీ అయిన శిశు వినికిడిపై జాయింట్ కమిటీ ఒక నెల వయస్సులో వినికిడి స్క్రీనింగ్, రెండు నెలల వయస్సులో ఆడియోలాజికల్ డయాగ్నసిస్ మరియు మూడు నెలల వయస్సులోపు ముందస్తు జోక్యంలో నమోదు చేయాలని సిఫార్సు చేస్తుంది. జోక్యం వినికిడి పరికరాలు లేదా కోక్లియర్ ఇంప్లాంట్లు కావచ్చు, ఇవి విజయవంతమవుతాయి. వినికిడి పరికరాలు లేదా కోక్లియర్ ఇంప్లాంట్లతో, చిన్న వయస్సులోనే శ్రవణ శిక్షణ మరియు స్పీచ్ థెరపీతో కలిపి, పిల్లవాడు ప్రధాన స్రవంతి పాఠశాలకు హాజరై, వారి తోటివారితో పోల్చదగిన విజయవంతమైన జీవితాన్ని గడపవచ్చు.మార్పుకు నేను ఎలా సహకరించగలను?న్యాయవాదమే కీలకం. నవజాత శిశువుకు అవసరమైన ప్రతి పరిస్థితిలో వినికిడి పరీక్ష కోసం వాదించండి.ఇది టీకాలు వేయించుకోవడం ఎంత ముఖ్యమో అంతే ముఖ్యం. నవజాత శిశువులకు టీకాలు వేయడం మరియు దృష్టి పరీక్షలతో పాటు దీనిని షెడ్యూల్ చేయాలని విధాన నిర్ణేతలను కోరండి.

ఇది గుర్తించే రేట్లను మెరుగుపరుస్తుంది మరియు ఎక్కువ మంది శిశువులు జోక్యం చేసుకోవడానికి మరియు సాధారణ బాల్యాన్ని కలిగి ఉండటానికి మంచి అవకాశాన్ని పొందడానికి నిరంతరం దోహదం చేస్తుంది. వారి చెవులు చిన్నవి కావచ్చు కానీ అవి చాలా ముఖ్యమైనవి అని గుర్తుంచుకోండి!

## వైభవంగా సంకష్టహార గణపతి విజయదుర్గ ధ్వజస్తంభ ప్రతిష్ట

■ **ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వర రావు**





**కూకట్‌పల్లి, మార్చి 02, (నవభూమి ప్రతినిధి) :** బాలానగర్ చరబండ రాజు కాలనీలోని శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నందు నిర్వహిస్తున్న సంకష్టహర గణపతి విజయదుర్గ ధ్వజస్తంభ ప్రతిష్టాపన ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయ అభివృద్ధిలో సహకరించి రాజు కాలనీ లోని భక్తులందరికీ భాగస్వాములను చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ రాజేశ్వరరావు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు రమేష్, మహిళా మోర్చ నాయకులు శివరంజని, బాలానగర్ డివిజన్ నాయకులు నరేందర్ గౌడ్, ప్రదీప్ రెడ్డి, రాజేంద్ర కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు చరబండ రాజు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్‌పల్లి, మార్చి 02, (నవభూమి ప్రతినిధి) :** మాదాపూర్ హైటెక్స్ ఎగ్జిబిషన్ హాల్ లో నిర్వహించిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ సంస్థల అధినేత, బిజెపి నాయకులు మల్కా కొమురయ్య, పల్లవి దంపతుల కుమారుడు మాల్క యశస్వి, ప్రకృతి ల వివాహ వేడుకలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను అభినందించి ఆశీర్వదించారు. అనంతరం మాల్క వారి వివాహ వేడుకకు విచ్చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమార్, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని వడ్డేపల్లి రాజేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు





# బ్యాగులు మోయవద్దని కాంగ్రెస్ ఇంఛార్జ్ అనడం పెద్ద జోక్ - కేటీఆర్



**హైదరాబాద్, మార్చ్ 2, నవభూమి ప్రతినిధి–** కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ చరిత్ర అంతా బ్యాగులు మోయడమే, కేసీఆర్ అప్పు చేసి సంపద సృష్టించి ప్రజలకు పంచారు, ఒక్క ఏడాదిలోనే లక్షా 50 వేల కోట్ల రూపాయల అప్పు చేసి రేవంత్ ఏం చేసిండు? తెలంగాణను దోచుకుని రాహుల్ గాంధీ అకౌంట్ లో డబ్బులు వేస్తున్నారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ నిలుస్తుంది. గెలుస్తుంది, చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డితో సహా పలువరు సర్పంచ్ లు 500 మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరిక బ్యాగులు మోసి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డిని పక్కన పెట్టుకొని బ్యాగులు మోయొద్దని కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి మీనాక్షి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అప్పట్లో చంద్రబాబుకు బ్యాగులు మోస్తే ,ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానానికి రేవంత్ రెడ్డి బ్యాగులు మోస్తున్నాడని ఆరోపించారు. మంచి మైక్ లో చెప్పాలి చెడు చెవిలో చెప్పాలంటున్న రేవంత్ ఒక్క మంచి పని చేయలేదు కాబట్టే ఎవరూ మైక్ లో చెప్పడం లేదన్నారు. హైడ్రా విధ్వంసం, ఆర్ఆర్ టాక్స్, భూకబ్జాలు, అంతులేని అవినీతితో కుప్పకూలిన ఎస్ఎల్బీసీ టన్నెల్, మొన్ననే కొట్టుకపోయిన పెద్దవాగు, మునిగిన వట్టెం పంప్ హౌస్ ఇలా చెప్పడం మొదలుపెడితే రేవంత్ చెవుల నుంచి రక్తం కారుతుందన్నారు కేటీఆర్. చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండల మాజీ %పీ్రా% గోవర్ధన్ రెడ్డితో పాటు సుమారు 500 మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన కేటీఆర్, తెలంగాణలో రేవంత్ రెడ్డిని తిట్టని వ్యక్తి లేరన్నారు. జనవరి 26న ఖాతాల్లో డబ్బులు పడతాయని హామీ ఇచ్చి, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని చెప్పారు. రుణమాఫీ జరగలేదు, పెన్షన్లు పెరగలేదు, రైతు భరోసా లేదు, ఆడబిడ్డలకు తులం బంగారం లేదు, కళ్యాణ లక్ష్మి నిలిపివేశారు" అని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో ప్రశాంతంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో విధ్వంసం, అరాచకాలతో కుప్పకూలిందన్నారు కేటీఆర్. "హైడ్రా, మూసి కూల్చివేతలతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని దెబ్బతీశారు. మేడ్చల్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య చేయడం దురదృష్టకరం" అన్నారు కేటీఆర్. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై మాట్లాడుతూ, "కేసీఆర్ హయాంలో 90% పనులు పూర్తయ్యాయి. కేవలం 10% పనులు చేస్తే చేవెళ్లకు నీళ్లు వస్తాయి. కానీ రేవంత్ రెడ్డి అలా చేయడం లేదు. కేసీఆర్‌కు పేరు వస్తుందన్న అసూయతో ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. మూసి సుందరీకరణ కోసం రూ.1,50,000 కోట్లు ఖర్చు చేసి కమిషన్లు దండుకొని, కాంగ్రెస్ అధిష్ఠానానికి పంపి తన పదవి కాపాడుకోవాలని చూస్తున్నారు" అని విమర్శించారు. "కేసీఆర్ నాయకత్వంలో 'నీళ్లు, నిధులు, నియామకాలు' అన్న తెలంగాణ ఉద్యమ నినాదం సాకారమైంది. ఇంటింటికి మంచినీళ్లు, పొలాలకు సాగునీరు తెచ్చాము. కాళేశ్వరం తో పాటు మిగతా సాగునీటి పథకాలతో వరి ఉత్పత్తిలో దేశంలో నంబర్ వన్‌గా తెలంగాణ నిలిచింది. పదేళ్లలో తలసరి ఆదాయంలో భారతదేశంలోనే అగ్రస్థానంలో నిలిపాము. రైతుబంధు, రుణమాఫీ ద్వారా లక్ష కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసాము. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, 24 లక్షల ప్రైవేట్ ఉద్యోగాలు సృష్టించాము" అని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి హయాంలో నీళు పాతాళంలోకి, నిధులు ఢిల్లీకి వెళ్తున్నాయి. రైతులకు రుణమాఫీ లేదు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు. ఒక్క సంవత్సరంలో రూ.1,50,000 కోట్ల అప్పు చేసి, ఒక్క కొత్త పథకం కూడా ప్రారంభించలేదు. 450 మంది రైతులు, ఆటో డ్రైవర్లు, చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టారు" అని కేటీఆర్ ఆరోపించారు. రాబోయే పంచాయతీ, ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయాన్ని సాధిస్తుందని, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. "తెలంగాణ ప్రయోజనాల కోసం కేసీఆర్ గారే శ్రీరామరక్ష అన్న కేటీఆర్, గులాబీ జెండా ఎగిరితేనే తెలంగాణ గెలుస్తుంది నిలుస్తుందని అన్నారు

# ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం ప్రారంభోత్సవ శుభాకాంక్షలు

**కొత్తగూడెం మార్చి 2 నవభూమి ప్రతినిధి:** రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతవారం వ్యాపార సముదాయాలకు 24 గంటల అనుమతి ఇవ్వడం పట్ల రాష్ట్ర మైనారిటీ నాయకులు.

# మాలలు మిలిటెంట్ పోరాటాలకు సిద్ధంగా ఉండాలి

- పిల్లి సుధాకర్ రాష్ట్ర అధ్యక్షులు
- జాతీయ మాలమహానాడు తెలంగాణ విభాగం
- వరంగల్ ఉమ్మడి జిల్లా మాలమహానాడు సమావేశం
- షమీమ్ అక్తర్ రిపోర్ట్ ఎందుకు భయట పెట్టడం లేదు?
- అంతా మాలల్ని అణిచివేసే కుట్రలే
- మందకృష్ణ మాదిగకు భయపడే గడువు పొడగింపు
- మందకృష్ణ మాదిగ మాల ఉపకులాల మధ్య చిచ్చుపెడుతున్నాడు
- మాలలు ప్రత్యక్ష యుద్ధనికి బయటకు రావాలి
- యస్సీ వర్గీకరణ చట్టబద్ధత ప్రయత్నాలను అడ్డుకోవడానికి సిద్ధంగా ఉండాలి

**హైదరాబాద్, మార్చ్ 2, నవభూమి ప్రతినిధి–** జాతీయ మాలమహానాడు ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశం హన్మకొండ నందనార్ మాల భవన్ లో జిల్లా అద్యక్షులు బొల్లం రాంకుమార్, అద్యక్షతన జరుగగా రాష్ట్ర అద్యక్షులు పిల్లి సుధాకర్ హాజరై మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధంగా అశాస్త్రీయంగా వర్గీకరణ జరిగిందని అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలలని అణిచివేసే కుట్రలకు పాల్పడుతున్నారని వాపోయారు,షమీమ్ అక్తర్ కమిటీ తప్పుల తడాఖా అని అన్నారు.ఇంతవరకు ఆ రిపోర్ట్ ఎందుకు భయట పెట్టడం లేదని ప్రశ్నించారు? మార్చిలో వర్గీకరణ చట్టబద్ధతకు పూనుకుంటే మాలల ఆగ్రహాన్ని ప్రభుత్వం చవిచూడాల్సి వస్తుందని అన్నారు, మందకృష్ణ మాదిగ మాలలపైన ద్వేషాన్ని చూపడం సరికాదని అన్నారు, మాల ఉపకులాల మధ్య చిచ్చుపెట్టడం పనికిమాలిన చర్యలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం యస్సీ రిజర్వేషన్ ల శాతాన్ని 20% కి పెంచాలని అన్నారు. మాలల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. ఈ మనువాదుల కుట్రలను ఎదుర్కోవడానికి మాలలు ప్రత్యక్ష మిలిటెంట్ తరహా ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఈసమావేశంలో ప్రొ. ఎర్రగట్టు స్వామి, ప్రొ. సదాశివుడు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు చిట్టిమళ్ళ సమ్మయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు, వరంగల్ జిల్లా అద్యక్షులు బొల్లం రాంకుమార్, నాయకులు కర్రి శ్యాంబాబు, దండ్రి శ్రీనివాస్, పాడుగల నర్సయ్య, మల్లం రాజ్ కుమార్, పనికర శ్రీనివాస్, ఉసిల్ల ఉదయ్, గరిగె అనిల్,బెజ్జం పాపారావు,కాళేశ్వరం రామన్న,మందుల రఘు, రామిండ్ల బాబురావు, సంపతి రఘు,అంకూస్ రవి, సింహాద్రి,జనగాం రవి, తదితరులు పాల్గొన్నారు.లి

# నేటి తరానికి సీనియర్ సిటిజన్స్ ఆదర్శంగా ఉండాలి

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్ – మార్చి 2:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ వేంకటేశ్వర కాలనీ వెస్ట్ నందు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహించిన సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. నేటి తరానికి సీనియర్ సిటిజన్స్ మార్గదర్శకులుగా ఉండి మంచి, చెడులను తెలియజేస్తూ వారికి సన్మార్గాన్ని చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, ఎల్లా గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, విజయ్ హరీష్, సీనియర్ సిటిజన్స్ సభ్యులు సమ్మయ్య, శంకరయ్య, రామ్ చందర్, రాజ్ కుమార్, ఆంజనేయులు, విష్ణు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులకు మేధోశక్తిని పెంపొందిస్తాయి

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్ – మార్చి 2 :(నవభూమి ప్రతినిధి)** కొంపల్లి మున్సిపాలిటీ పరిధి "సిలోం గ్రామర్ స్కూల్" నందు నిర్వహించిన క్యూరియస్ క్వెస్ట్ ఎక్స్ పో సైన్స్ ఫెయిర్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... పిల్లల్లో మేధో శక్తిని పెంపొందించడంలో సైన్స్ ఫెయిర్ లు ఎంతగానో ఉపయోగపడతాయని, తద్వారా పిల్లల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పూజారి లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు